# వనపర్తి జిల్లాలో పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

● జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**వనపర్తి ప్రతినిధి మే 11 ప్రభాతవార్త:** మే 13న జరగబోయే పార్లమెంటు ఎన్నికల నిర్వ హణకు వనపర్తి జిల్లాలో సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ నేడోక ప్రకటనలో తెలిపారు. శనివారం నాగర్‌కర్నూల్ ఐడీఓసీలో ఎన్నికల సాధారణ పరిశీలకులు,మూడు జిల్లాల ఎన్నికల అధికారులు,సహాయ రిటర్నింగ్ అధికారులు,రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పోలింగ్ సిబ్బందిని మూడవ ర్యాండ్ మైజేషన్ ద్వారా పోలింగ్ నిర్వహణ విధులు కేటాయించారు.వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 296 పోలింగ్ కేంద్రాలు 11 ఆలగ్జరి పోలింగ్ కేంద్రాలు వెరసి 307 పోలింగ్ కేంద్రాలకు 20 శాతం అదనంతో 1476 మంది పోలింగ్ సిబ్బందిని కేటాయించారు.369 ప్రిసైడింగ్ అధికారులు,369 సహాయ ప్రిసైడింగ్ అధికారులు,738 ఓపిఓలను తీసుకున్నారు.నాగర్‌కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గంలో మొత్తం 17,38,254 మంది ఓటర్లు ఉండగా అందులో మహిళలు 873340 ఓటర్లు,పురుషులు 864875 మంది ఇతరులు 39 మంది ఓటర్లు ఉన్నారు వనపర్తి నియోజకవర్గంలో 2,73,863 మంది ఓటర్లు ఉండగా వారిలో 1,35,876 మంది పురుషులు,1,37,984 మంది మహిళలు,3 ట్రాన్స్ జెండర్ ఓటర్లు ఉన్నారు. ఎన్నికలు పారదర్శకంగా ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ సిబ్బంది తో పాటు కేంద్ర సాయుద బలగాలను మోహరించినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో సి.సి కెమెరాలు, వెబ్ కెమెరాలు,అవసరమైన చోట వీడియో తీయించడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వారీగా వనపర్తి నియోజకవర్గంలో మొత్తం 307 పోలింగ్ స్టేషన్లకు 32 మంది(162 మంది పీడబ్ల్యూడీ,103 సీనియర్ సిటిజన్స్) దరఖాస్తు చేసుకోగా254 మంది తమఓటు హక్కును తమ ఇంటి వద్దనే ఓటు వినియోగించుకున్నట్లు తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు,అత్యవసర సేవలు నిర్వహించే సిబ్బంది 2718 మంది తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఫెసిలిటేషన్ సెంటర్‌లో వినియోగిం చుకున్నారు.ఓటర్లను ఆకర్షించడానికి వనపర్తి జిల్లాలో 7 మోడల్ పోలింగ్ కేంద్రాలు,5 మహిళా పోలింగ్ కేంద్రాలు,1 యువ ఓటర్లు మరొకటి దివ్యాంగుల పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. మోడల్ పోలింగ్ కేంద్రాల వివరాలు-7 : పోలింగ్ కేంద్రం సంఖ్య 149 మండల పరిషత్ ప్రైమరీ స్కూల్,అచ్చుతపూర్,మండల పరిషత్ ప్రాథ మిక పాఠశాల బుద్దారం పి.ఎస్.నెం 259 పోలింగ్ కేంద్రం సంఖ్య 277 మండల పరిష త్ ప్రాథమికోన్నత పాఠశాల,కేశం పేట,పోలింగ్ కేంద్రం సంఖ్య 189 మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కంచిరావు పల్లి,231-మండల పరిషత్ ప్రాథమిక వీరాయపల్లి, 29-జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల,ఘనపూర్ ఏర్పాటు చేయడం జరిగింది జిల్లా గ్రంథాల య కార్యాలయం (రాజీవ్ చౌక్)వనపర్తిలో యూత్ పోలింగ్ స్టేషన్ 118 ఏర్పాటు చేసారు.బాలుర ప్రభుత్వ జూని యర్ కళాశాల 144 వనపర్తి లో దివ్యాంగుల పోలింగ్ కేంద్రం ఏర్పాటు. మహిళా పోలింగ్ కేంద్రాలు-5: పోలింగ్ కేంద్రం సంఖ్య 110 హరిజనవాడ,వనపర్తి,125కార్యనిర్వహక సబ్ డివజన్(ఫైర్ స్టేషన్ రోడ్డు) వనపర్తి,119-జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠవాల,138- మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కే.డి.ఆర్‌నగర్,వనపర్తిలో ఆకర్షనీయంగా తయారు చేసి సిద్ధం చేయడం జరిగిందన్నారు.

**జిల్లాలో అమలైన 144 సెక్షన్ : ఎన్నికల జిల్లా అధికారి తేజస్ నందలాల్ పవార్**

వనపర్తి జిల్లాలో మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఎన్నికల ప్రవర్తనా నియావళి,క్రిమనల్ కోడ్ యాకన్ట సెక్షన్ 144 ప్రకారం మే,11 శనివారం సాయంత్రం 6 గంటల నుండి రాజకీయ పార్టీల ప్రచారం పరిసమాప్తం ,చేస్తూ జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ నేడు ఉత్తర్వులు జారీ చేశారు శనివారం సాయంత్రం 6 గంటల తర్వాత అభ్యర్థులకు ప్రచారం చేయడానికి వచ్చిన ఇతర ప్రాంతం వారు నియోజకవర్గం వదిలి వెళ్లిపోవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. శనివారం సాయంత్రం 6 గంటల నుండి పోలింగ్ రోజు సోమవారం సాయంత్రం 6 గంటల వరకు లిక్కర్ శాపులు,కల్లు దుకాణాలుఅన్ని మూసిఉంచాలని ఆదేశించారు.అదేవిధంగా కౌంటింగ్ రోజు అయిన జూన్ 4వ తేదీన ఉదయం నుండి కౌంటింగ్ ప్రక్రియ పూర్తి అయ్యే వరకు మద్యం షాపులు మూసి ఉంచేవిధంగా ఉత్తర్వులు జారీ చేసారు.పోలింగ్ రోజున బూత్‌ల వద్ద 100 గజాల పరిధిలో గుమికూడటం ,ప్రచారం చేయడం లాంటివి నిషేదం నేటి సాయంత్రం నుండి 5 మందికి మించి ఒకచోట గుమికుడటం నిషేదం పై ఉత్తర్వుల్లో జారీ చేసిన నిషేధాజ్ఞలు ఎవరైనా ఉల్లంఘిస్తే క్రిమినల్ కోడ్ యాక్ట్ కింద చర్యలు తప్పవని హెచ్చరించారు.

## మూడవ విడత ర్యాండమైజేషన్ పూర్తి



**గద్వాల ప్రతినిధి మే11 ప్రభాతవార్త:** మే 13, న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా నాగర్ కర్నూలు పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రుచేశ్ జైవన్షి ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత కలెక్టరేట్ లోని ఎస్ఐసి హాల్ లో నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గనికి సంబందించి ఎన్నికల నిబంధనల ప్రకారం పారదర్శకంగా ఎన్ ఐ సి సాఫ్ట్ వెర్ వినియోగిస్తూ అన్ లైన్ లో పోలింగ్ సిబ్బందికి సంబంధించిన మూడవ విడత ర్యాండమైజేషన్ నాగర్ కర్నూల్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్, గద్వాల అదనపు కలెక్టర్ ముసిని వెంకటేశ్వర్లు సమక్షంలో రాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. గద్వాల్, అలంపూర్ నియోజకవర్గాకు సంబంధించి మొత్తం 594 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి గద్వాల్ నుండి 1456, అలంపూర్ 1400 పోలింగ్ సిబ్బందికి మూడవ విడత ర్యాండమైజేషన్ ద్వారా ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గద్వాల్ జిల్లా నుండి ర్యాండమైజేషన్‌లో ఎల్‌డియం అయ్యప్ప రెడ్డి, ఈడియం శివ, తదితరులు పాల్గొన్నారు.

## అంతా గప్‌చుప్..!!

**-అభ్యర్థుల నిశబ్ద యుద్ధం షురూ..**

**-ఓటరు స్లిప్పులు పంపిణీకి శ్రీకారం**

**-ఓటరు దేవుళ్లను ప్రసన్నం చేసుకునే యత్నం**



**భూత్పూర్,మే 11,ప్రభాతవార్త:** గడచిన నెల రోజుల అభ్యర్థులు,పార్టీల ముమ్మర ప్రచారాలకు శనివారం సాయంత్రానికి తెరపడింది.ఎన్నికల కమిషన్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారాలు శనివారం ఐదు గంటలకు నిషేధింపబడడంతో ఎక్కడివాళ్లు అక్కడే గప్‌చుప్ అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు.అభ్యర్థులు గుట్టుచప్పుడు కాకుండా ఆర్భాటాలకు తావివ్వకుండా ఇంటింటికి వెళ్తూ ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు.అభ్యర్థులు వారు అనుచరులు ఓటర్లను ఇంటింటికి వెళ్లి ప్రత్యక్షంగా కలుసుకునేందుకు నిశబ్ద యుద్ధానికి తెరలేపుతున్నారు.ఓటరు స్లిప్పుల పంపిణీ పేరిట ఓటరు దేవుళ్లను ప్రసన్నం చేసుకునేందుకు ఆయా పార్టీల అభ్యర్థులు కసరత్తు చేస్తున్నారు.ఈ క్రమంలో ఓటర్లను నయానో బయానో నచ్చచెబుతూ బ్యాలెట్ పేపర్‌ను చూపుతూ తమ పార్టీ గుర్తులను వారికి మాడల్ బ్యాలెట్ పేపర్‌ను చూయిస్తూ ఓటర్లను తమ అమూల్యమైన ఓటును తమ పార్టీ గుర్తుకే వేయాలని అభ్యర్థిస్తున్నారు.ఈ క్రమంలో ఓటర్లను ఆయా పార్టీల నేతలు,కార్యకర్తలు ప్రలోభాలకు లోను చేసే అవకాశాలు కూడా లేకపోలేవు.మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో దేవరకద్ర నియోజకవర్గం అత్యంత కీలకమైందనే చెప్పాలి. దేవరకద్ర నియోజకవర్గంలో ఉన్న భూత్పూర్,అడ్డాకుల,మూసాపేట,కొత్తకోట,మదనాపురం,సీసీకుంట,దేవరకద్ర మండలాల్లో భూత్పూర్ మండలం అత్యంత కీలకమైందిగా భావిస్తున్నారు.భూత్పూర్ మండలం ఏ పార్టీకి మద్దతిస్తుందో ఎన్నికల్లో ఆ పార్టీ తప్పనిసరిగా గెలుస్తుందనే భావనను రాజకీయ పరిశీలకులు వ్యక్తం చేస్తున్నారు.గడచిన ఎన్నికల్లో ఆయా పార్టీల జయాపజయాలు దేవరకద్ర మండలంలో అధిక ఓటర్లు గల్గిన భూత్పూర్ అత్యంత ప్రాధాన్యత సంత రించుకుందని పలువురు భావిస్తున్నారు.ఇక పార్టీల విషయానికొస్తే బీఆర్ఎస్‌కు కంచుకోటగా నిలుస్తూ వస్తున్న భూత్పూర్ ఓటర్లు ఈ సారి మార్పును కోరి బీఆర్ఎస్‌ను తిరస్కరించి కాంగ్రెస్‌కు ఓట్లేసి అనూహ్యరీతిలో కాంగ్రెస్‌కు విజయం చేకూర్చారు,సిట్టింగ్ ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని మరొక సారి గెలిపించుకుని పార్లమెంట్‌లో తమ ప్రాభవాన్ని చాటుకునేందుకు అలుపెరుగని పోరాటం చేస్తూ ఎన్నికల ప్రచారం చేశారు.ఇక బీజేపీ ప్రధాని నరేంద్ర మోడీ నిర్మించిన ఆయోధ్య రామమందిరాన్ని ప్రచార అస్త్రంగా చేసుకుని ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు.పార్టీ అభ్యర్థి డీకే అరుణ మండలంలోని ప్రతి గ్రామాన్ని -మిగతా2లో..



మహబూబ్‌నగర్

వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట



# ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు ఎక్కడికి పోవు

● బాబా సాహెబ్‌కు భారతరత్న ఇచ్చి గౌరవించిన సంస్కారం మాది
● 10 సీట్లు పైన గెలిపిస్తే తెలంగాణ విమోచన దినాన్ని బిజెపి నిర్వహిస్తుంది
● తెలంగాణను ఏటిఎంగా వాడుకుంటున్న సీఎం రేవంత్‌రెడ్డి
● త్రిబుల్ తలాక్‌ను రద్దు చేసి మైనార్టీ మహిళల ఆత్మగౌరవాన్ని నిలబెట్టాం
● కాశ్మీర్ ప్రజలు స్వేచ్ఛవాయును పీల్చుకోవడం నరేంద్ర మోడీ చలువే
● రెండు లక్షల రుణమాఫీ దేవుడు ఎరుగు.. రెండు రూపాయలు కూడా చేయలేదు
● కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా హాట్ కామెంట్స్

**వనపర్తి ప్రతినిధి, మే 11 ప్రభాతవార్త:** పార్లమెంటు ఎన్నికల్లో 10 సీట్లకు పైగా గెలిస్తే అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహిస్తామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అన్నారు. శనివారం నాగర్ కర్నూల్ పార్లమెంటు ప్రచారంలో భాగంగా వనపర్తి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఎస్సీ, ఎస్టీ, బీసీల కులాలకు రిజర్వేషన్లు ఎత్తేస్తామని మార్ఫింగ్ వీడియోలతో ప్రజలను మభ్యపెట్టి ప్రయత్నం చేశారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తెలంగాణలో అధికారం వచ్చిన వంద రోజుల్లో రైతులకు రెండులక్షల రుణమాఫీ చేస్తానని, నేటికి కూడా రెండు రూపాయలు కూడా చేయకపోవడం విడ్డూరమని ఎద్దేవా చేశారు. తెలంగాణ ఇతర రాష్ట్రాలకు దోచిపెట్ట పనిలో పడ్డారు కానీ, రాష్ట్రంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను, వారి సంక్షే మాలను అందించడంలో విఫలమైనట్లు పేర్కొన్నారు. దేశంలో నరేంద్రమోడీ పాలన గర్వించదగ్గ ఉందని ప్రపంచ దేశాలు కొనియాడుతున్నాయి అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో భారతదేశంలో ఉండే కాశ్మీర్ ను ఆర్టికల్ 370 నీ రద్దు చేసి భారతావనిలో విలీనం చేసి స్వేచ్ఛగా బ్రతికేందుకు కృషి చేశామన్నారు. రాహుల్ గాంధీ నేటి వరకు రామ మందిరం దర్శించుకోవడం వెనుక ఉన్న అంతర్యం ఏంటని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ కాదు. బాబా ఎంఐఎంకి అనుబంధంగా ఉన్నారని అన్నారు. మైనార్టీ కోసం త్రిబుల్ తలాక్ ప్రవేశపెట్టి మహిళల ఆత్మగౌరవం నిలబెట్టిన చరిత్ర బిజెపి పార్టీ అన్ని గుర్తు చేశారు. ఎన్నో ఏండ్లుగా బాబాసాహెబ్ అంబేద్కర్ కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తే చివరి శ్వాస వరకు కూడా భారతరత్న ఇవ్వలేదని దుయపడ్డాడు. మోడీ ప్రభుత్వం బాబాసాహెబ్ అంబేద్కర్‌కి భారతరత్న ఇచ్చి సముచిత -మిగతా2లో..





వనపర్తి బహిరంగ సభలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి అమిత్ షా, సభకు హాజరైన ప్రజలు, కార్యకర్తలు

## ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్‌ను గెలిపించుకుందాం!

● రైతు భరోసాను ఆపిన ఘనత బిఆర్ఎస్‌దే
● బిజెపిని,బిఆర్ఎస్‌ను బొంద పెట్టి కాంగ్రెస్‌ను గెలిపించాలి
● డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క

**గద్వాల ప్రతినిధి మే 11 ప్రభాతవార్త:** ప్రజాస్వామ్య పరిరక్షణకు బిజెపి,బిఆర్ఎస్‌ను ఓడించి కాంగ్రెస్‌ను గెలిపించాలి డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క,పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ,జడ్పి చైర్మన్ సరిత తిరుపతయ్య,మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్,బండ్ల గణేష్‌లు అన్నారు. గద్వాల పట్టణంలోని నోబుల్ స్కూల్ పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో సందర్భంగా నాగర్ కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి మల్లు రవికి మద్దతుగా ప్రచార కార్యక్రమంలో భగాంగా గద్వాల జిల్లా కేంద్రంలో జెడ్పిచైర్ పర్సన్, గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరిత తిరుపతయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్,రోడ్డు కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఎక్సైజ్,పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ,ఎంపీ అభ్యర్థి మల్లు రవి,ఏఐసిసి కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్,సీని నిర్మాత బండ్ల గణేష్,మున్సిపల్ చైర్మన్ బి.ఎస్ కేశవు హాజరైనారు. పట్టణంలోని రోడ్డు షో కార్యక్రమం అనంతరం పాత బస్టాండు నందు వైఎస్ఆర్ చౌరసానత నందు కార్నర్ మీటింగ్ నిర్వహించారు.ఈసందర్భంగా అతిధులు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ విభజన హామీలు మరచిన బిజెపిని బొందపెట్టి ప్రజాస్వామ్యపరిరక్షణకై కాంగ్రెస్ పార్టీని గెలిపించు కోవాలని రాష్ట్ర డిప్యూటి ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క అన్నారు. శనివారం గద్వాల పట్టణంలో నిర్వహించిన రోడ్డు షో,కార్నర్ మిటింగ్ ప్రచార కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ బిజెపి ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేయడానికి కుట్రలు పన్నూతు రాజ్యాంగాన్ని మర్చి రిజర్వేషన్లు తొలగించడానికి 400 సీట్లు అడుగుతుందని అలాంటి పార్టీకి ఒక్క సీటు కూడా రాకుండా చూసే భాద్యత నడిగడ్డ ప్రజలదని గుర్తు చేశారు.పార్లమెంటుఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నాగర్‌కర్నూల్ అభ్యర్థి మల్లు రవికి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. జెడ్పిచైర్‌పర్సన్,కాంగ్రెస్ పార్టీగద్వాల ఇంచార్జీ సరితమ్మ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన 6 గ్యారెంటీల గురించి బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు గొంతు చించుకుంటున్నాయని,కేంద్రంలో ఉన్న బిజెపి ఒక్కొక్కరి ఖాతాలో జన్‌దన్ యోజన్ కింద 15 లక్షలు వెస్తామని,రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని నమ్మబలికిన బిజెపికి 3016 రూపాయల నిరుద్యోగ భృతి,డబుల్ బెడ్ రూం ఇల్లు,రైతు రుణమాఫీ చేయని బిఆర్ఎస్ పార్టీ కూడా దిగజారి కాంగ్రెస్‌ని విమర్శించే స్థాయికి రావడం సిగ్గు చేటని సరిత తిరుపతయ్య అన్నారు. పార్లమెంటు అభ్యర్థి మల్లు రవి మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రభం జనాన్ని ఎవరు ఆపలేరని,మెజారీటి స్థానాల్లో గెలిచి సత్తా చ కాంగ్రెస్ పార్టీ నాగర్‌కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి మల్లు రవి ధీమా వ్యక్తం చేశారు.ఏఐసిసి కార్యదర్శి ,మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండని 100 రోజుల్లోనే ఐదు గ్యారెంటీ పథకాలను అమలు చేసిన గనత రేవంత్ రెడ్డి కే దక్కిందని చెప్పారు ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుడు ,కార్యకర్త భేషజాలకు పోకుండా కలిసికట్టుగా పని చేసి మల్లు రవి హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి చైర్మన్ బండారి భాస్కర్,గట్టు తిమ్మప్ప,బండ్ల చంద్రశేఖర్ రెడ్డి,గంజిపేట శంకర్,ధరూర్ జెడ్పిటిసి పద్మ వెంకటేవ్వరరెడ్డి,మదుసూదన్ బాబు,ఇసాక్ ,అమరవాయి కృష్ణరెడ్డి,నల్లారెడ్డి, గోనుపాడుశ్రీనివాస్‌గౌడ్,లత్తిపురం,వెంకట్రామి రెడ్డి,అల్వాల రాజశేఖరరెడ్డి, ఆనంద్ గౌడ్,గట్టు కృష్ణమూర్తి కౌన్సిలర్లు,ఎంపిటిసిలు,సిపిఐ ఆంజనేయులు,సిపిఎం వెంకటస్వామి ,కౌన్సిలర్లు,మాజీ సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు వివిధ గ్రామాల నుంచి పెద్దఎత్తున పాల్గొన్నారు.

## బాలానగర్ చౌరస్తాలో భారీగా మద్యం పట్టివేత

● గోవా నుంచి రాజమండ్రికి తరలిస్తున్నట్లు అనుమానం
● రాష్ట్రంలోనే సంచలనం సృష్టించిన రెండు కోట్ల ఏడు లక్షల 36 వేల విలువ గల మద్యం
● పోలీసులపై ప్రశంసలు కురిపించిన డీఎస్పీ వెంకటేశ్వర్లు



మద్యం తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్న పోలీసులు

**బాలానగర్, మే 11 ప్రభాతవార్త :** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్‌లో పెద్ద ఎత్తున మద్యం పట్టుబడింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం బాలానగర్ మండల పోలీసులకు సమాచారం రావడంతో ఎస్సై తిరుపాజీ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించి పట్టుకోవడం జరిగిందని మహబూబ్‌నగర్ డీఎస్ప వెంకటేశ్వర్లు మీడియాకు తెలిపారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను స్థానిక మీడియా సమావేశం ఏర్పాటు చేసి వెల్లడించారు.పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో గోవా నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాజమండ్రికి తరలించేందుకు ఓ లారీ ద్వారా అక్రమ మద్యం రవాణాకు పథకం పన్నారని తెలిపారు. లారీలో మద్యాన్ని తరలిస్తున్న విషయం అడ్డాకుల ఎస్సైకి సమాచారం రావడంతో స్థానిక పోలీసులకు అలర్ట్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి 10 గంటల ప్రాంతంలో బాలానగర్ ఎస్సై తిరుపాజీ ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తాలో తనిఖీలు నిర్వహిస్తున్న సందర్భంలో లారీ డ్రైవర్ లారీ ఆపి దిగి పారిపోవడానికి ప్రయత్నించడంతో పోలీస్ సిబ్బంది వెంబడించి పట్టుకున్నారు. లారీ డ్రైవర్‌ను విచారిస్తే మద్యాన్ని తరలిస్తున్న విషయాన్ని ఒప్పుకోవడం జరిగిందని తెలిపారు.లారీలో 2000ల మద్యం కాటన్‌లు ఉన్నాయని, సుమారు 18 వేల పైగా లీటర్ల లిక్కర్‌ను స్వాధీనపరచుకోవడం జరిగిందని తెలిపారు. వీటి విలువ సుమారు రెండు కోట్ల ఏడు లక్షలు 36 వేల రూపాయలు ఉంటుందని,ఈ వ్యవహారానికి సంబంధించి ఇద్దరు వ్యక్తులు దొరికారని తెలిపారు. గోవా నుంచి మద్యం వస్తుందని చెప్పారని, గోవా నుంచి వచ్చిన డ్రైవర్లు బెల్గాం వద్దకు వచ్చి వెళ్లిపోయారని వివరించారు. బెల్గాం దగ్గర ఇప్పుడు పట్టుబడ్డ వీరికి అప్పజెప్పడం జరిగిందన్నారు. వీరు రాజమండ్రి దగ్గరికి వచ్చినాక ఫోన్ చేయమన్నారని అక్కడికి వేరే వాళ్లు వచ్చి తీసుకుపోతారని చెప్పారు. ఇందులో రాజకీయ కోణం ఉందా మరే ఇతర కారణాలు ఉన్నాయో, విచారణ పూర్తయిన



సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ వెంకటేశ్వర్లు

తర్వాత తెలుస్తుందని తెలిపారు. త్వరలో అందరిని అరెస్టు చేస్తామని, ఆ తర్వాత మీడియా ద్వారా అన్ని విషయాలు వెల్లడిస్తామని డీఎస్పీ వెంకటేశ్వర్లు వివరించారు.ఈ విలేఖరుల సమావేశంలో జడ్చర్ల రూరల్ సిఐ నాగార్జునగౌడ్, బాలానగర్ ఎస్సై తిరుపాజీ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ తనిఖీలలో పాల్గొన్న ఎస్సై తిరుపాజీతో పాటుకానిస్టేబుల్ బాలచంద్రుడు, రాము, ప్రకాష్, సత్యం, ఇబ్రహీం, దేవేందర్‌రెడ్డి, సత్యనారాయణ,వ దౌలత్‌లను డీఎస్పీ వెంకటేశ్వర్లు అభినందించారు.

స్థానిక పోలీసులు... ఎక్సైజ్ డిపార్టుమెంట్ సంయుక్త ఆపరేషన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషనర్ ఎక్సైజ్ డిపార్టుమెంట్ ఆర్. కిషన్‌స్థానిక పోలీసులు ఎస్సై తిరుపాజీ వారి సిబ్బంది సహకారంతో పాటు రంగారెడ్డి జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎక్సైజ్ డిపార్టుమెంట్ సిబ్బంది జాయింట్ యాక్షన్‌తోనే ఇంత భారీ మద్యం పట్టుబడడం జరిగిందని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషనర్, ఎక్సైజ్ డిపార్టుమెంట్ ఆర్. కిషన్ తెలిపారు. శనివారం ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై తిరుపాజీతో కలసి విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం గోవా నుంచి ఆంధ్రప్రదేశ్, రాజమండ్రి వరకు మద్యాన్ని రవాణా చేస్తున్నట్లు, మద్యాన్ని తరలిస్తున్న వెహికల్ నంబర్ ఇన్ఫర్మేషన్ తమకు రావడంతో బాలానగర్‌లో దాడులు చేసి పట్టుకోవడం జరిగిందని వివరించారు.2000ల మద్యం డబ్బాలు ఉన్నాయని అందులో గ్రీన్ రాయల్, రాయల్ క్వీన్, రాయల్ బ్లూ మద్యం బాటిళ్లు ఉన్నాయని తెలిపారు. వీటి మొత్తం 18,200 లీటర్లని వీటిధర సుమారు రెండు కోట్ల ఏడు లక్షల 36 వేల రూపాయలు ఉంటుందన్నారు. గోవా నుంచి ఏపి రాజమండ్రికి వెళ్తుందని డ్రైవర్ చెప్పారన్నారు. డ్రైవర్లు లాల్ భరత్‌రావు, ఉద్దవ్ పాండులు గోవా రాష్ట్రంకు చెందిన వారన్నారు. కేసులు నమోదు చేసి రిమాండ్ చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోనే చరిత్ర సృష్టించిన పెద్ద భారీ మద్యం తరలింపు కేసును ఛేదించిన ఎస్సై తిరుపాజీని, ఎక్సైజ్‌శాఖ సిబ్బందిని అసిస్టెంట్ కమిషనర్ అభినందించారు.

## పంద్రాగస్టులోగా రుణమాఫీ పక్కా

● రైతులు, మహిళల పక్షపాతి రేవంత్‌రెడ్డి
● నియోజకవర్గానికి 4 వేల ఇండ్లు కేటాయిస్తాం
● డబ్బులకు ఇండ్లు అమ్ముకున్న చరిత్ర బిఆర్ఎస్ నాయకులది
● మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో,మే 11 ప్రభాతవార్త:** పంద్రాగస్టులోగా రైతు రుణమాఫీ చేస్తామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం ఫతేపూర్ గ్రామంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్‌రెడ్డి సారథ్యంలో రైతుల పక్షపాతిగా మహిళా పక్షపాతి పని చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం విద్య, వైద్యాన్ని పూర్తిగావిస్మరించారని ఆయన విమర్శించారు. కానీ కాంగ్రెస్‌పార్టీ ఇప్పుడు విద్య, వైద్యం ప్రజలకు ఉచితంగా అందించడమే కాకుండా ఉపాధి అవకాశాలు కూడా పెంచేందుకు ప్రణాళికలు సిద్దం చేసిందని ఆయన స్పష్టం చేశారు.పేదల ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచడానికి కరువుతోనే సతమతమౌతున్న సమయంలో నాడు సోనియాగాంధి ఉపాధి హామీ పథకాన్ని అమలు చేస్తే, బిజెపి ప్రభుత్వం ఆ పథకాన్ని రద్దు చేయడానికి ప్రయత్నాలు చేసింది కానీ, బిజెపి ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించి పేదవారి కోసం పార్లమెంట్‌లో పోరాటం చేస్తే ఉపాధి హామీ పథకం కొనసాగుతుందని, కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తే 100 రోజుల పనిదినాలు 150 పనిదినాలు పెంచి ప్రతిరోజు నాలుగు వందల రూపాయలకు పెంచుతుందని ఆయన చెప్పారు. గత బిఆర్ఎస్ పాలనలో డబుల్ బెడ్‌రూం ఇల్లు పేరుతో కాంట్రాక్టర్లకు మేలు చేసి, పేదలకు నాణ్యతా లోపంతో అరకొరగా ఇండ్లు కట్టించి వాటిని కూడా డబ్బులకు అమ్ముకున్న చరిత్ర వారిదని ఆయన ఆరోపించారు. మన ప్రభుత్వం సంవత్సరానికి 4 వేల ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని, ప్రతి ఇంటికోసం ఐదు లక్షల రూపాయలు మహిళలకు అకౌంట్లో వేస్తామని ఇష్టం వచ్చిట్లు ఇల్లు కట్టుకోవచ్చని ఆయన చెప్పారు. ప్రతి మహిళా సంఘానికి రూ. 5 లక్షల వరకు రుణపరిమితి పెంచడం జరిగిందని, పావలా వడ్డీ బకాయిలు చెల్లించడం జరుగుతుందని ఆయన చెప్పారు. ప్రతి తండాకు బిటి రోడ్డు వేయిస్తామని,అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు,పెన్షన్లు ఇస్తామని ఆయన స్పష్టం చేశారు.రేవంత్‌రెడ్డి మన పాలమూరు బిడ్డ మన భవిష్యత్తు తరాలకు అభివృద్ధి పనులు చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. మరి ఆయనకు మనం అండగా నిలిచి రేపటి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డికి ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి రేవంత్‌రెడ్డికి రిటర్న్‌గిఫ్ట్ ఇద్దామని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.అనంతరం పలువురు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే సమక్షంలో చేరారు. కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, పండరినాథ్, నరేష్,లాలునాయక్, మాజీ జడ్పీటిసి శేఖర్‌నాయక్, కృష్ణజీ, శ్రీనివాస్ యాదవ్, చెన్నయ్య యాదవ్, అబ్దుల్ ఫారుఖ్, భాస్కర్ పాల్గొన్నారు.

## డిప్యూటీ సిఎం మల్లు బట్టి విక్రమార్కకు ఘన స్వాగతం



**ఇటిక్యాల మే11 ప్రభాతవార్త:** మున్నల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో శనివారం ఉదయం డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్కకు ఏఐసీసీ కార్యదర్శి అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మల్లు రవిఘన స్వాగతం పలికారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మల్లంపూర్ నియోజకవర్గంలోని ఐజ పట్టణంలో, జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని రోడ్ షో కార్యక్రమానికి హాజరు కానుండగా రాష్ట్ర డిప్యూటీ సిఎం మల్లుభట్టి విక్రమార్కకు అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ స్థానిక మండల కాంగ్రెస్ నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించారు. స్వాగతం పలికిన మండల కాంగ్రెస్ ముఖ్యనాయకులు లక్ష్మీనారాయణరెడ్డి, జోగుల రవి, వెంకటేష్ యాదవ్, నరసింహులు యాదవ్, సిరాజ్ హమ్మద్, పోతురాజు సోమానాద్రి ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు



మండల మహిళా అధ్యక్షురాలు శశికళను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

**రేవల్లి మే11 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని గత పది సంవత్సరాపాటు టిఆర్ఎస్ పార్టీలో కొనసాగిన బిఆర్ఎస్ నాయకులు రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు వాడల పర్వతాలు ఆధ్వర్యంలో వనపర్తి లోని ఎమ్మెల్యే మేఘారెడ్డి పార్టీ కార్యాలయంలో మేఘారెడ్డి సమక్షంలో మండల మహిళా అధ్యక్షురాలు శశికళ తో పాటు బీఆర్ఎస్ పార్టీ నుంచి దాదాపు 20 మందిని కాంగ్రెస్ పార్టీ కందువాలు తూడి మేఘారెడ్డి వారిని కాంగ్రెస్ పార్టీ కండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సత్యశీల రెడ్డి, వాడల పర్వతాలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**కొత్తకోట మే 11 ప్రభాతవార్త:** కొత్తకోట పట్టణం ఆరవ వార్డుకు చెందిన ఊషన్న మేస్త్రి అనారోగ్యంతో మృతి చెందగా, విషయం తెలుసుకున్న జె.ఎస్.రాములు ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, పూలమాలతో నివాళుల ర్పించారు. అనంతరం అంత్యక్రియల నిమిత్తం మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అదే విధంగా కాంగ్రెస్ నాయకులు దేవర కద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో జెఎస్ఆర్ ఫౌండేషన్ నిర్వాహకులు జె.మహిమ రాజు, సతీష్, రాజు, కర్ణ కుమార్, నాయకులు జె.కె.రాజు, చంద్రమోహన్, గమా లియల్, స్కైలాబ్, నాగరాజు, చంద్రబాబు, మహేందర్, అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

## శనైశ్చరస్వామికి తిల, తైలాభిషేక పూజలు



**బిజినేపల్లి, మే11 ప్రభాతవార్త:** నంది వడ్డేమాన్ గ్రామంలో శనివారం శనిత్రయోదశి సందర్భంగా శ్రీసార్థసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా తిల అభిషేకాలు పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డా. గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి ఆధ్వర్యంలో శనేశ్వర స్వామికి, పరమ శివునికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తుల జన్మరిత్యా, గోచార రిత్యా అర్థాష్టమ శని, అష్టమశని, ఏలినాటి శనిగ్రహదోషాలు తొలగుటకు, శనిగ్రహ శాంతి కొరకుశనేశ్వర స్వామిని నువ్వులనూనె, జల్లెడుపూలు, జమ్మిఆకులతో, బ్రహ్మ సూత్రం గల పరమ శివునికి భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు ప్రత్యేకంగా నిర్వహించడం విశేషపుణ్యం ఫలితం అన్నారు. గణపతి, నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఉమ్మడి జిల్లా వివిధ ప్రాంతాల నుంచి వచ్చినభక్తులు తెల్లవారుజామునుండి స్వామివారికి ప్రత్యేకంగా అభిషేకాలు, అష్టోత్తర, అర్చనలు పూజలు చేశారు. పరమశివుని అభిషేక రుద్రాభిషేక అర్చన పూజలలో భక్తులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ గోపాలరావు, గ్రామ ఆలయ కమిటి సభ్యులు, వీరశేఖర్, ప్రభాకర్, పుల్లయ్య, ఆలయ అర్చకులు గవ్వమఠం శాంతికుమార్, ఉమామ హేశ్వర్, మల్లికార్జున్, జయంత్, సాయి, భక్తులు, మహిళలుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన యువకులు



మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సమక్షంలో చేరిన యువకులు

**మక్తల్, మే11 ప్రభాతవార్త:** ఎన్నికల ప్రచారం చివరి రోజు మక్తల్ మండలం మాద్వార్ గ్రామానికి చెందిన కొందరు యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎన్నికల చివరి రోజు కావడంతో నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణ పురవీధుల గుండా బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి మన్నె శ్రీని వాస్‌రెడ్డికి మద్దతుగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ర్యాలీలో పాల్గొన్నారు. కారు గుర్తు ఓటువేసి అత్యధిక మోజార్టీతో గెలిపించాలని కార్య కర్తలను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ ఛైర్మన్ నర సింహ గౌడ్, నర్సింహారెడ్డి, జి.ఈశ్వర్‌యాదవ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హజ్ యాత్రకు వెళ్లే ముస్లిం సోదరులకు సన్మానం



**మక్తల్, మే 11 ప్రభాతవార్త:** మక్తల్ నుండి పవిత్ర హజ్ యాత్రకు వెళ్తున్న మక్తల్ పట్టణానికి చెందిన హజ్ యాత్రికులు నూరుద్దీన్, కరమ తుల్లబేగ్, వెల్డర్ జహంగీర్, జహీద్ అలీకి నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పార్టీ కార్యాలయంలో హజ్ యాత్రికులను సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశం సర్వమత సమానానికి పుట్టినిల్లు అన్నారు. హజ్‌యాత్రలో మక్తల్ ప్రాంతం బాగుకోసం దువా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మక్తల్ టౌన్ అధ్యక్షుడు రవికుమార్, మక్తల్ మండల అధ్య క్షుడు గణేష్‌కుమార్, మక్తల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలకు అక్షింతలు కాదు.. డబల్ బెడ్ రూమ్స్ కావాలి

- రాష్ట్ర ఎక్సైజ్ ,పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

**వీపనగండ్ల మే 11 ప్రభాతవార్త:** దేశంలో అయోధ్య రాముడి శ్రీరాముని అక్షింతలు తీసుకువచ్చి ప్రజలకు పంచుతే వారికి సంక్షేమ పథకాలు అందుతాయా వారు అభివృద్ధి చెందుతారా అని రాష్ట్ర ఎక్సైజ్ ,పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రశ్నించారు శనివారం నాడు మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం శ్రీరాముని అడ్డుపెట్టుకొని దేవుని పేరుతో ఓట్లు దండుకోవడానికి మోస పూరితమైనటువంటి మాటలు వాగ్దానాలు చేస్తుందని తమకు దేవుడంటే శ్రీరాముడు అంటే భక్తి భావన ఉందని ప్రజలు అందరూ కూడా శ్రీరామ నవమి సందర్భంగా దేవుని పాదాలదగ్గర అక్షింతలు వేసి నమస్కరించు కుంటారని అటువంటి అయోధ్య నుండి అక్షింతలు తీసుకు వచ్చినమని ప్రగల్బాల్ పలుకుతూ దేవుని పేరుతో ఓట్లు అడుగుతున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు ప్రజలకు కావాల్సింది అక్షింతలు కాదు డబల్ బెడ్ రూమ్ ఇల్లు వృద్ధాప్య పెన్షన్లు రైతులకు రెండు లక్షల రుణమాఫీ మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం అయినటువంటి బస్ సౌకర్యం రైతులు పండించినటువంటి పంటలకు గిట్టుబాటు ధర రెండు లక్షల అసమానతలు తొలగి వారి కుటుంబాల మెరుగుపడేటందు కోసం అవకాశాలు ఉంటాయని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అప్పుడే ప్రజలలో ఆర్థిక అసమానతలు తొగుతాయని ఆయన అభిప్రాయపడ్డారు తమ పిల్లలను చదివించుకోవాలంటే ఆర్థికపరమైనటువంటి ఇబ్బందులు తొలగాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్రం ఇప్పటికే కేసీఆర్ ప్రభుత్వము కోట్ల రూపాయలు అప్పులపాలు చేసి పోయిందని వాటికి వడ్డీలు కట్టడానికి సరిపోతుందని ఆయన అన్నారు కేసీఆర్ చేసినటువంటి అప్పులలో ప్రతి గ్రామము 25 లక్షల రూపాయలు అప్పులు కట్టాల్సి వస్తుందని అవే డబ్బులు ఉంటే ప్రతి సంవత్సరం గ్రామలకు అభివృద్ధి కోసం దోహదపడేవని ఆయన అభిప్రాయపడ్డారు ఇందిరమ్మ కుటుంబం దేశం కోసం త్యాగాలు చేసినటువంటి కుటుంబమని ఆ కుటుంబం నుండి ప్రధానమంత్రి రాహూల్ గాంధీ అయ్యే అవకాశం ఉందని తెలంగాణ వచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకోవాలంటే రాహూల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని ఆయన ఆకాంక్షించారు ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు దర్మానికి న్యాయానికి ఆధర్మానికి జరుగుతున్న ఎన్నికలని ప్రజలు వీటిని గ్రహించి పెద్ద ఎత్తున తమ సహాకారాలు అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు రావుల నారాయణ రెడ్డి మాజీ రైతుబంధు అధ్యక్షుడు మండల ఎత్తం కృష్ణయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోదాల బీరయ్య యాదవ్ వీపనగండ్ల మాజీ సర్పంచ్ గంగిరెడ్డి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బాల్ రెడ్డి మురళి ఆశన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు రవీందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు శివ యాదవ్ వీపనగండ్ల గ్రామ అధ్యక్షుడు నక్క విష్ణు సంగినేనిపల్లి ఎంపీటీసీ ఇంద్రకంటి వెంకటేష్ సగనమోని వెంకటస్వామి అలియాస్ వైయస్ గోపాల్దిన్నె బాల్ రెడ్డి సుదర్శన్ రెడ్డి సిపిఎం నాయకులు వెంకటేశ్వర్ గౌడ్ రామకృష్ణ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలలో పంచాయతీ కార్యదర్శులు అన్ని వసతులు కల్పించాలి

- ఎంపీడీఓ మహ్మద్‌హజార్ మెహియుద్దీన్
- పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎంపీడీఓ



వేములలోని పోలింగ్ బూత్‌ను పరిశీలించి వసతులు అడిగి తెలుసుకుంటున్న ఎంపీడీఓ

**ఇటిక్యాల మే11 ప్రభాతవార్త:** మే 13 సోమవారం జరిగే పార్లమెంటరీ ఎన్నికలకు సంబంధించి పాల్గొనే అధికారులకు స్థానిక పంచాయతీ కార్యదర్శులు అన్ని రకాల వసతులు ఇబ్బందులు లేకుండా కల్పించాలని ఎంపీడీఓ మహ్మద్‌హజార్ మెహి యుద్దీన్ సూచించారు. సోమవారం పార్లమెంట్ ఎన్నికల్లో కొనసాగుతుండగా పోలింగ్ బూత్‌లలో టేబుళ్ల ,కుర్చీలు, విద్యుత్ సౌకర్యం, మరుగుదోడ్ల సౌకర్యం, తాగునీటి సౌకర్యం ,ఫ్యాన్లు పనిచేసేలా అలాగే ఓటర్లు ఓటు వేసేందుకు వస్తుండగా వైద్య సిబ్బంది ఆద్వరనయంలో చూసుకోవాలని ఆదేశించారు. అంతేకాక ఎన్నికల విధులలో పిఒ, ఏపిఒ, ఓపిఒ, పోలీస్ సిబ్బంది ,ఆరోగ్య సిబ్బంది తదితర శాఖల అధికారులు సిబ్బంది విధులు నిర్వహిస్తుండగా వారికి బోజన వసతులు అధికారులకు కావల్సిన సౌకర్యాలు ఉండేలా కార్యదర్శులు ఏర్పాట్లు చూసుకోవాల ఎంపీడీఓ ఆదేశించారు. సోమవారం పార్లమెంటు ఎన్నికల్లో నిర్వహిస్తుండడంతో కొండేరు లోని 7.8.9 పోలింగ్ బూతులను అలాగే వేములలోని 32 33 పోలింగ్ బూతులను పరిశీలించి అక్కడి డిఎల్ఓలతో కేంద్రాల్లో కేంద్రాలలోని వసతులపై అడిగి తెలుసుకున్నారు.

# సమ్మర్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోండి



విద్యార్థులకు సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్న దృశ్యం

**మహ్మదాబాద్, మే 11 ప్రభాతవార్త :** విద్యార్థులకు చదువుతోపాటు గేమ్స్ కూడా చాలా అవసరం. గేమ్స్ ఆడటం వలన పిల్లలు శారీరక ధృఢంగా ఉండటమే కాకుండా వారు స్పోర్ట్స్ కోటా కింద ఉద్యోగాలు కూడా సంపాదించే అవకాశం ఉందని కోచ్ ఎజాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహ్మదాబాద్ మండల కేంద్రం జిల్లా పరిషత్ ఖోఖో, వాలీ బాల్, సమ్మర్ క్యాంపు ద్వారా విద్యార్థినీ, విద్యార్థులకు ఉదయం 6 గం.ల నుండి 8 గం.ల వరకు సాయంత్రం 5 గం.ల నుండి 7 గం.ల వరకు కోచింగ్ ఇవ్వడం జరుగుతుంది. కావున ఆసక్తి గలవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కోచ్‌లు శ్రీకాంత్, సత్యనారాయణ, బాబా తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు ఎక్కడికి పోవు




మాట్లాడుతున్న కేంద్ర మంత్రి అమిత్ షా, సభకు హాజరైన ప్రజలు, కార్యకర్తలు

(మొదటి పేజీ తరువాయి)

గౌరవం ఇచ్చిందని అన్నారు. పార్లమెంటు నాగర్‌కర్నూల్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేంద్ర ప్రభుత్వం నాగర్‌కర్నూల్ జిల్లా అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలను మంజూరు చేసిందని అమిత్ షా చెప్పారు. కల్వకుర్తి నుంచి కొల్లాపూర్ మీదుగా నంద్యాల వరకు జాతీయ రహదారి నిర్మాణం కోసం రూ. 820 కోట్లు, సోమశిల వద్ద ఐకాన్ బ్రిడ్జి నిర్మాణం కోసం రూ.1,100 కోట్ల, అలంపూర్ జోగులాంబ దేవా లయం అభివృద్ధికి రూ.100 కోట్లు మంజూరు చేసిందని వివరించారు. అచ్చంపేటను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. పార్లమెంటు ఎన్నికల్లో భరత్ ప్రసాద్ భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో కేంద్ర సంక్షేమ పథకాలుఅమలు చేసి జాతీయ రహదారులను రైల్వే లైన్లను, సోమశిల సిద్దేశ్వరం వంతెననిర్మాణం కోసం మక్కువ చూపారని గుర్తు చేశారు. నాగర్కర్నూల్ కల్వకుర్తి నేషనల్ హైవే కోసం నిధులు కేటాయించడం జరిగిందని, భద్రాచలం జోగులాంబ వరంగల్ దేవాలయాలను పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దుతామని అన్నారు. ఈ సమావేశంలో మాజీ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజీ ఆచారి, ఎంపీ పోతుగంటి రాములు, పార్లమెంటు అభ్యర్థి భరత్ ప్రసాద్, రాష్ట్ర అధికార ప్రతినిధి కట్ట సుధాకర్, మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు, అప్సర్ భాష, బిజెపి జిల్లా అధ్యక్షులు నారాయణ, జడ్పి చైర్మన్ లోక్‌నాథ్ రెడ్డి, జక్క రఘునందన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీశైలం, జ్యోతి రమణ, ప్రభాకర్, ఎల్లలేని సుధాకర్, రామచంద్రరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యంగారి రెడ్డి, ప్రవీణ్, జ్యోతి, బచ్చురాం, సోషల్ మీడియా అధికార ప్రతినిధి పెద్దిరాజు, ఆర్ఎస్ఎస్ బీజేవైఎం, బిజెపియువ మోర్చా నాయకులు పాల్గొన్నారు.

## డిస్ట్రిబ్యూషన్ కేంద్రం పరిశీలన



**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 11 ప్రభాతవార్త:** మహబూబ్‌గర్ జిల్లా కేంద్రంలో మహబూబ్‌నగర్ నియోజకవర్గానికి సంబంధించి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని ఎన్నికల అధికారులు పరిశీలించారు. ఆదివారం ఈవిఎంలు, పోలింగ్ మెటీరియల్ పంపిణీకి ఏర్పాట్లు సాధారణ పరిశీలకులు షెవాంగ్ గ్యాచో భూటియా, జిల్లా ఎన్నికల అధికారి జి. రవినాయక్ పరిశీలించారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నారు.

## బహిరంగ సభకు భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు

**మహ్మదాబాద్, మే 11 ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించే జన జాతర మహాసభకు ముఖ్య అతిథిగా ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధి చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డికి మద్దతుగా హాజరైన సందర్భంగా ఈ బహిరంగ సభకు మహ్మదాబాద్ ఎంపిటిసి గూళ్ల చెన్నయ్య, గూళ్ల శివకుమార్ ఆధ్వర్యంలో దాదాపు 100 మంది బయలుదేరి వెళ్లారు.

## అంతా గప్‌చుప్..!!

(మొదటి పేజీ తరువాయి)

సందర్శిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇక తెలంగాణలో అధికార పార్టీ కాంగ్రెస్ ఆరు గ్యారంటీలనే ప్రధానంగా ప్రచార అస్త్రాలుగా చేసుకుని ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. పార్టీ అభ్యర్థి డాక్టర్ చల్లా వంశీచంద్‌రెడ్డిని ఎలాగైనా గెలిపించుకుని పార్లమెంట్‌లో తమ సత్తా చాటాలని ప్రయత్నిస్తున్నారు. ఏదేమైనా పార్లమెంట్ ఎన్నికల బరిలో ప్రధానంగా ఏర్పడిన త్రిముఖ పోటీలో గెలుపెవరి దన్నదీ చెప్పడం అంత సులువైందని కాదపలువురు రాజకీయపరిశీలకులు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## అయిజ పట్టణానికి త్వరలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల

### హామీ ఇచ్చిన డిప్యూటీ సిఎం

**అయిజ మే 11 ప్రభాతవార్త:** పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో అయిజ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ జన జాతర భారీ ర్యాలీ కార్యక్రమానికి రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇందులో భాగంగా ఆయన దృష్టికి కాంగ్రెస్ పట్టణ నాయకులు డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని వినతి పత్రం అందించడంతో ఆయన స్పందిస్తూ త్వరలోనే డిగ్రీ కళాశాలతో పాటు మహిళా జూనియర్ కళాశాల మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. పట్టణంలో గత పది సంవత్సరాలుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోసం అయిజ పట్టణము అయిజ మండల ప్రజలు అలుపెరగని పోరాటం చేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. అలాగే పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా నాగర్‌కర్నూల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థిగా మల్లురవిని ఆశీర్వదించాలని ర్యాలీలో భాగంగా ప్రజలను కార్యకర్తలను విన్నవించారు. డిగ్రీ కళాశాల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల మంజూరుకు హామీ ఇచ్చినందుకు అయిజ పట్టణం అయిజ మండలంలో ఉన్న సుమారు ఒక లక్ష పదివేల మంది ప్రజల తరపున 70 వేల ఓటర్ల తరపున రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సంపత్ కుమార్‌కు కాంగ్రెస్ పట్టణ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ర్యాండమైజేషన్ పూర్తి




ర్యాండమైజేషన్ ప్రక్రియలో పాల్గొన్న ఎన్నికల అధికారులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 11 ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో భాగంగా శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని ఎన్ఐసి సమావేశ మందిరంలో పోలింగ్ సిబ్బంది మూడవ ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర ఎన్నికల సంఘం, సాధారణ పరిశీలకులు షెవాంగ్ గ్యాచో భూటియా సమక్షంలో పోలింగ్ సిబ్బంది మూడవ విడత ర్యాండమైజేషన్ నిర్వహించి మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో మహబూబ్‌నగర్, జడ్చర్ల, దేవరకద్ర నియోజకవర్గాలు సంబంధించి ప్రక్రియను పూర్తి చేయడం జరిగింది. పోలింగ్ సిబ్బందిని ఆయా పోలింగ్ కేంద్రాలకు కేటాయిస్తూ నిర్వహించిన ర్యాండమైజేషన్ కార్యక్రమానికి మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రవినాయక్, నారాయణపేట జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కోయ శ్రీహర్ష హాజరయ్యారు. సూక్ష్మపరిశీలకుల మూడవ ర్యాండమైజేషన్ నిర్వహించి పోలింగ్ కేంద్రాలకు కేటాయించడం జరిగింది. నారాయణపేట జిల్లాకు సంబంధించి నారాయణపేట, మక్తల్ నియోజకవర్గాలకు సంబంధించి పోలింగ్ సిబ్బంది, సూక్ష్మ పరిశీలకుల ర్యాండమైజేషన్ నిర్వహించి పోలింగ్ కేంద్రాలకు కేటాయించారు. జిల్లా ఇన్ఫర్మేటిక్ అధికారి సత్యనారాయణమూర్తి, మ్యాన్ పవర్ నోడల్ అధికారి ప్రవీణ్ తదితరులు హాజరయ్యారు.

# 13న పార్లమెంటు ఎన్నికలు

- వనపర్తి జిల్లాలో 144 సిఆర్‌పిసి సెక్షన్ అమలు
- జిల్లా ఎస్పి రక్షిత కే మూర్తి



**వనపర్తి ప్రతినిధి మే 11 ప్రభాతవార్త:** పార్లమెంటు ఎన్నికల సందర్భంగా జిల్లా ఎస్పి రక్షిత కే మూర్తి మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల సందర్భంగా జిల్లాలో శాంతిభద్రతలకు సంబంధించి ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా శనివారం సాయంత్రం 6 గంటల నుండి ఈనెల 14వ తేదీన సాయంత్రం 6 గంటల వరకు జిల్లాలో 144 సిఆర్‌పిసి సెక్షన్ అమలులో ఉంటుంది కావున జిల్లాలో ఎవరు కూడా నలుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుంపులు గుంపులుగా తిరగవద్దు, జిల్లాలో బహిరంగ సభలు, ర్యాలీలు నిషేధం ఉంటుందని పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ రోజున ఎవ్వరు కూడా పోలింగ్ కేంద్రాల చుట్టూ గుమికూడి ఉండవద్దు పోలింగ్ స్టేషన్ దగ్గరలో ఉన్న 100 మీటర్స్ లైన్స్ దాటి ఎవ్వరు లోపలికి రావద్దు కావున జిల్లాలో ప్రజలు ఇట్టి విషయంపైన దృష్టి సారించి పోలీస్ అధికారులకు సిబ్బంది సహకరించాలని, ఎవరైనా ఈ నియమ నిబంధనలను పాటించ కుండా ఇబ్బందులకు గురిచేస్తే వారిపైన, అలాగే నియోజకవర్గం కానీ ప్రజలు కానీ మొదలైన వారు ఉండ కూడదని అలా ఉన్నవారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతందని తెలిపారు. ఎవరైనా ఎన్నికల సమయంలో ఓటర్ల ను ప్రలోబాలకు గురి చేస్తున్నారని సమాచారం తెలిస్తే వెంటనే సీవిజిల్ ఆప్‌లో కానీ, డయల్ 100కి కానీ దగ్గరలోని పోలీస్ స్టేషన్ వారికి కానీ సమాచారం ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు.

## మోడల్ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**కొత్తకోట మే11 ప్రభాతవార్త:** కొత్తకోట మండలంలోని అమడబాకుల ప్రభుత్వ ఆదర్శ కళాశాలలో 2024 –25 విద్యాసంవత్సరానికి పదో తరగతి ఉత్తీర్ణులై విద్యార్థినీ విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కె.శ్రీనివాసాచారి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రథమ సంవత్సరంలో యం.పి.సి ,బై.పి.సి, సి.ఇ.సి, ఇ.సి కోర్సులుఆంగ్ల మాధ్యమంలో అందుబాటులో వున్నాయని ప్రతీ కోర్సులో 40సీట్లు మొత్తం ప్రథమ సంవత్సరంలో 160 సీట్లున్నాయని తెలిపారు. మే నెల10 తేదీనుంచి మే నెల25వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని బాలికలకు ఉచిత పుస్తకాల పంపిణీ ఉంటుందని డే స్కాలర్సుకు కొత్తకోట నుండి ఆర్‌టిసి బస్సు సదుపాయం ఉందని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఆటో డ్రైవర్ల జీవితాలతో చెలగాటమాడిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ది చెప్పాలి

**మాగనూరు, మే11 ప్రభాతవార్త:** మాగనూరు మండల కేంద్రంలోని శనివారం జరిగిన విలేఖరుల సమావేశంలో బూత్ అధ్యక్షులు భీంరాజ్ మాట్లాడుతూ రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితిలో ఉన్న ఆటో డ్రైవర్ల జీవితాలతో చెలగాటమాడిన కాంగ్రెస్ ప్రభుత్వానికి పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ది చెప్పాల్సిన బాధ్యత ఆటో డ్రైవర్లపై ఉందని గుర్తు చేస్తున్నాన్నారు. ఎందుకంటే అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారంటీలని చెప్పి కేవలం ఉచిత బస్సు ప్రయాణం ఒక్కటి పెట్టి ఆటోలపై ఆధారపడి జీవిస్తున్న కొన్నివేల కుటుంబాల జీవితాలు రోడ్డు పాలు చేసిన ఘనత ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని ఈఎన్నికల్లో కాంగ్రెస్‌ప్రభుత్వానికి తగినగుణపాఠం చెప్పాలని తెలిపారు.

## బిసిలపై కపట ప్రేమ

- సమాజ్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ శ్రీనివాస్ సాగర్



మాట్లాడుతున్న శ్రీనివాస్ సాగర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 11 ప్రభాతవార్త:** బిసిల వ్యతిరేకిగా ముద్రపడి, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న బిసిల నుంచి ఈ ఎన్నికల్లో తీవ్ర వ్యతిరేకతను కూడగట్టుకున్న డికె అరుణకు ఓటమి తప్పదని, ఆమె ఓటమికి బిసి సమాజ్ అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో తమ కమిటీల ద్వారా నిర్ణయించుకోవడం జరిగిందని బిసి సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎం. శ్రీనివాస్ సాగర్ అన్నారు. బిసి సమాజ్ ఉమ్మడి జిల్లా కార్యాలయంలో జిల్లాలోని అన్ని బిసి సమాజ్ కమిటీల ఆధ్వర్యంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ బిసిలపై కపట ప్రేమ చూపిస్తుందని పేర్కొన్నారు. బిసిల పట్ల వ్యతిరేకంగా ఒంటెద్దు పోడలను బిసి సమాజ్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఇతర ప్రధాన పార్టీలో లోక్‌సభ అభ్యర్థులుగా బరిలో ఉన్న మన్నె శ్రీనివాస్‌రెడ్డిగాని, వంశీచంద్‌రెడ్డి ఎవరు కూడా ఈ విధంగా బిసిలకు వ్యతిరేకంగా పని చేయలేదని, కలుపుకుని ముందుకు వెళ్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేస్తూ బిసి కులాల మధ్య సంఘాల మధ్య చిచ్చు పెడుతున్న డికె అరుణ ఓటమే ధ్యేయంగా తాము పని చేస్తున్నామన్నారు. గతకొన్ని సంవత్సరాలుగా బిసిల పక్షాన పోరాడుతున్నది ఒక్క బిసి సమాజమేనని శ్రీనివాస్ సాగర్ అన్నారు. మహబూబ్‌నగర్‌లో రెండు పర్యాయాలు బిజెపి పార్లమెంట్ సీటును త్యాగం చేసిన శాంతికుమార్‌కు సీటు రాకుండా చేయడం తగదన్నారు. ఎక్కడ చూసినా బిసిల పట్ల నీవు చూపిస్తున్న కపట ప్రేమను బిసి సమాజం గమనించిందన్నారు. కార్యక్రమంలో బిసి సమాజ్ కో కన్వీనర్ సవారి సత్యం, దేవరకద్ర బిసి సమాజ్ కన్వీనర్ శేఖర్, మహబూబ్‌నగర్ బిసి సమాజ్ కోకన్వీనర్ రుద్రారం సత్యం, దేవరకద్ర నాయకుడు రొట్టె నరసింహులు, కొడంగల్ బిసి సమాజ్ కన్వీనర్ జంగం విశ్వనాథ్, మక్తల్ ఇంఛార్జి ఆంజనేయులు, బిసిసమాజ్ సభ్యులుకొండయ్య, పద్మశాలిదేవప్ప పాల్గొన్నారు.

## ముగిసిన ప్రచార పర్వం.. మూగబోయిన మైకులు

**చిన్నచింతకుంట, మే 11 ప్రభాతవార్త:** పార్లమెంట్ సాధారణ ఎన్నికల నేపథ్యంలో గతనెల రోజులకు పైగా హోరెత్తిన మైకులు, డిజెలు, నేతల ప్రసంగాలు శనివారంసాయంత్రం 6 గం.లకు ఎన్నికల ప్రచారం ముగిసింది. ఆయా పార్టీలకు చెందిన పోటీ చేస్తున్న అభ్యర్థులతో పాటు నాయకులు ఇంటింటికి వెళ్లి తమ పార్టీలు ఇస్తున్న హామీలను ప్రజలకు వివరిస్తూ ప్రచార హోరును నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామా లలో కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలోచెందిన నాయకులు, కార్యకర్తల ర్యాలీలతో హోరెత్తించారు. ఎన్నికల ప్రచారపర్వం ముగియడంతో ఆయా పార్టీల నేతల ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ప్రలోభాల పర్వానికి తెర తీశారు. సోమవారం ఉదయం 7 గం.ల నుంచి సాయంత్రం 6 గం.లకు పోలింగ్ జరగనుంది.

## మద్యం బంద్

### మద్యం షాపులను సీజ్ చేసిన అధికారులు

**అలంపూర్ మే 11 ప్రభాతవార్త:** తెలంగాణలో పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ప్రచారంతో పాటు మద్యం, మనీతో ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు అభ్యర్థులు సిద్ధమయ్యారు. ఎన్నికల కమిషన్ నియమావళి ప్రకారం పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో 48 గంటల రెండు రోజుల పాటు మద్యం విక్రయాలను నిలిపివేస్తున్నట్లు తెలిపింది. శనివారం సాయంత్రం 6 గంటల నుండి 13వ తేది సాయంత్రం 6 గంటల వరకు రాష్ట్ర వ్యాప్తంగా మద్యం దుకాణాలు బంద్ చేస్తున్నాట్లు పోలీసులు ఆదేశాలు జారీ చేస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ హనుమ నాయక్ తెలిపారు. అందులో భాగంగా అలంపూర్ ఎక్సైజ్ శాఖ పరిధిలోని అన్ని మద్యం షాపులను ఆ శాఖ అధికారులు సీజ్ చేస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ తెలిపారు.



సీజ్ చేస్తున్న అధికారులు

# ప్రచారం పరిసమాప్తం



- మూగబోయిన మైకులు..
- హోరాహోరీగా సాగిన ప్రచారం, సభలు
- ఇప్పటికే ముగిసిన అగ్రనేతల పర్యటనలు
- పోటాపోటిగా సభలు నిర్వహించిన పార్టీల నేతలు
- రేపు రెండు పార్లమెంట్ స్థానాలకు ఎన్నిక

**మహబూబ్‌నగర్ బ్యూరో,మే 11 ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల ప్రచార హోరు ముగిసింది. కొన్ని రోజులుగా సాగిన సభలు,సమావేశాలు, ర్యాలీలు నిన్నటి సాయంత్రంతో పూర్తి అయ్యాయి. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఆయా ప్రధాన పార్టీల నేతలు ప్రచారం ముగించారు. ఉమ్మడి పాలమూరులోని రెండు పార్లమెంట్ స్థానాల్లో ఎన్నిక జరుగనున్నది. ప్రధానంగా పోటీ బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యే ఉన్నది. ప్రధాని మోడీ ఇప్పటికే నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థానాల్లో సభలు నిర్వహించగా, సీఎం రేవంత్‌రెడ్డి,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తోపాటు ఇతర ప్రధాన నేతలు సభలు సమావేశాలు నిర్వహించి అభ్యర్థులకు మద్దతుగా నిలిచారు. పోలింగ్ ఈనెల 13న జరగనుండగా ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తూ వారికి ప్రసన్నం చేసుకుంటున్నారు. మద్యం, డబ్బుల పంపిణీకి పెద్ద ఎత్తున ప్రణాళికలు ఏర్పాటు చేసుకున్నట్లు తెలుస్తున్నది.

**మహబూబ్‌నగర్ పార్లమెంట్‌లో:** మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా 16,80వేల417 ఓటర్లున్నారు. ప్రధాన పార్టీలు బీజేపీ డీకే అరుణ, కాంగ్రెస్ నుంచి చల్లా వంశీచంద్‌రెడ్డి, బీఆర్ఎస్ నుంచి సిట్టింగ్ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి బరిలో ఉన్నారు. రాష్ట్రంలోనే తొలి అభ్యర్థిగా సీఎం రేవంత్‌రెడ్డి చల్లాను ప్రకటించడం, మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలోని 7అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందడంతో వంశీకి కలిసివచ్చే అంశాలుగా చెప్పవచ్చు. సీఎం సొంత జిల్లా కావడంతో అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని,పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు పూర్తి చేస్తామని, ఇప్పటికే కొడంగల్-మక్తల్- నారాయణపేట ఎత్తిపోతల పథకానికి రూ.4వేల కోట్లతో శ్రీకారం చుట్టిన సంగతి విషయాన్ని చెబుతూ మైలేజ్ పెంచుకుంటున్నారు. మాదిగల ఏబీసీడీ వర్గీకరణ, సంగం బండను తొలగించి 12గ్రామాలకు నీళ్లు పారిస్తామని స్వయంగా రేవంత్‌రెడ్డి చెప్పడంతో జనాలుఆకర్షితులవుతున్నారు. బీజేపీఅభ్యర్థిగా జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ కాంగ్రెస్ నేతలకు ధీటుగా ప్రచారం నిర్వహిస్తూ కౌంటర్ వేస్తూపర్యటనలు సాగించారు.తానుమంత్రిగా ఉన్నప్పుడు ఉమ్మడి పాలమూరు ప్రాజెక్టుల విషయంలో పాదయాత్రలు నిర్వహించినట్లు ప్రచా రంలో చెప్పారు.కేంద్రంలో మోడీరావాలంటే పాలమూరులో డీకే అరుణ గెలవాలని, కేంద్రంలో మోడీ ఏర్పడడం పక్కాఅని దీంతో తాను కేంద్రం నుంచి పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చి పాలమూరును అభివృద్ధి చేసే బాధ్యత తనదని చెబుతున్నారు. బీఆర్ఎస్ నుంచి సిట్టింగ్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి టికెట్ కేటాయించడంతో సౌమ్యుడిగా అందరికీ సుపరిచితుడు ఆయన. ఎంపీగా ఐదేండ్లలో పార్లమెంట్‌లో తెలంగాణ, పాలమూరు సమస్యలపై పోరాడానని, తాను పక్కాలోకల్ అనితనకు మద్దతు ఇవ్వాలంటూ . తన సొంత కంపెనీల్లో యువతకుఉద్యోగాలు కల్పించడమే కాదు..పాలమూరు సమస్యలపై కొట్లాడాలంటే కేసీఆర్‌కుఇవ్వాలని,అందుకే ఎంపీగాగెలిపించి కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రాబట్టే విషయంలో తనకు బలం ఇవ్వాల ని కోరుతున్నారు.

**నాగర్‌కర్నూల్ పార్లమెంట్‌లో:** నాగర్‌కర్నూల్ పార్లమెంట్‌లో మొత్తం ఏడు అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. మొత్తం 17లక్షల34వేల773 ఓటర్లున్నారు. నాగర్‌కర్నూల్ బీజేపీ ఎంపీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎంపీ పోతుగంటి రాములు తనయుడు భరత్ ప్రసాద్ బరిలో ఉన్నారు. పోతుగంటి రాములుకు నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సెగ్మెంట్‌లో పేరుప్రతిష్టలు ఉన్నాయి. అది కూడా భరత్‌కు మంచి మైలేజ్ తెచ్చిపెట్టింది. ప్రధాని మోడీతోపాటు అమిత్‌షా సభలు నిర్వహించి కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. అంతకముందు నాగర్‌కర్నూల్ పార్లమెంట్‌లో బీజేపీ పెద్దగాజనాల్లో లేకపోయినా బీజేపీలో డీసీసీబీ డైరెక్టర్ జక్కారఘునందన్‌రెడ్డి, వనపర్తిజెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డితోపాటు ఇతర ప్రముఖులు బీజేపీలో చేరడం పార్టీకి కలిసివస్తున్నది. కాంగ్రెస్ పార్టీ నుంచి టీపీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవి ఇప్పటికే ఎంపీగా సేవలం దించిన అనుభవం ఉన్నది.కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉండడం, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సెగ్మెంట్‌లోని ఐదు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఎంపీలు ఉన్నారు. బీఆర్ఎస్ నుంచి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ బరిలో ఉన్నారు. ఇటీవల మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సభతో బీఆర్ఎస్ వేవ్ పెరిగిందని చెప్పవచ్చు.

# పార్లమెంట్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

- ◆మే 13న ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్
- ◆ప్రజలు నిర్భయంగా ఓటుహక్కును వినియోగించుకోవాలి
- ◆144 సెక్షన్ అమలు ◆మద్యం షాపులు బంద్ చేయాలి
- ◆జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ జి.రవినాయక్
- ◆పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు : ఎస్పీ హర్షవర్ధన్‌రెడ్డి




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా రిటర్నింగ్ అధికారి జి. రవినాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో,మే 11 ప్రభాతవార్త :** ఈనెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ జి . రవినాయక్ వెల్లడించారు. పోలింగ్ స్వేచ్ఛాయుత, ప్రశాంత వాతావరణంలో జరిగేలా సర్వం సిద్ధం చేశామని పేర్కొన్నారు. శనివారం సాయంత్రం సమీకృత కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రిటర్నింగ్ అధికారి, జిల్లా ఎన్నికల అధికారి రవినాయక్, ఎస్పీ హర్షవర్ధన్‌తో కలిసి ఎన్నికల ఏర్పాట్లపై విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జి. రవినాయక్ మాట్లాడుతూ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 1937 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశామని చెప్పారు. వేసవికాలం దృష్ట్యా వీటిలో ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. 16 లక్షల 82 వేల 470 మంది ఓటర్లు ఉన్నారని, ఇందులో పురుషులు 8 లక్షల 32 వేల 256 మంది మహిళలు, 8 లక్షల 50 వే 172 మంది ఉన్నారని వివరించారు. పోలింగ్ కేంద్రాలలో దివ్యాంగులు, వయోవృద్ధుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి ఒకవీల్ ఛైర్, వయోవృద్ధులు దివ్యాంగులను తీసుకెళ్లేందుకు రవాణా సౌకర్యం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల్లో 31 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారని, నోటాతో కలుపుకుని ఒకటి ఎక్స్ట్రా ఉంటుందని, ఈ మేరకు ఒక్కొక్క పోలింగ్ స్టేషన్‌లో రెండు బ్యాలెట్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఎక్కడ ఎన్నికల నియమావళి ఉల్లంఘన జరగకుండా 21 ఎఫ్ఎస్‌టి, 21 ఎస్ఎస్టీ టీంలను ఏర్పాటు చేశామని చెప్పారు. సి విజిల్, కంట్రోల్ రూం యాప్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించామని పేర్కొన్నారు. 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం 214 రూట్లతో 214 మంది సెక్టార్ ఆఫీసర్లను నియమించామని, ఈవిఎంలను తీసుకెళ్లే వెహికల్స్‌కు జిపిఎస్ అనుసంధానం ఉంటుందని తెలిపారు. ఇతర జిల్లాల వారు ప్రచారానికి వచ్చిన వారు శనివారం సాయంత్రం 6 గం.ల తర్వాత పార్లమెంట్ పరిధిలో ఉండరాదని స్పష్టం చేశారు. ఇప్పటివరకు 178 కేసులకు సంబంధించి 2 కోట్ల 46 లక్షల నగదు స్వాధీనం చేసుకుని జిల్లా గ్రీవెన్స్ కమిటి ద్వారా పరిశీలన చేసి 148 కేసులకు సంబంధించి 2 కోట్ల 19లక్షల నగదు విడుదల చేసినట్లు తెలిపారు. ఒక కోటి 81 లక్షల రూపాయల విలువ గల 45069 లీటర్ల మద్యం సీజ్ చేసినట్లు తెలిపారు. ఇంటింటికి ఓటర్ స్లిప్పులను పంపిణీ చేశామని, దాదాపు 95 శాతం ప్రక్రియ పూర్తయిందని చెప్పారు. పోలింగ్ స్టేషన్లలో ఎన్నికల కమిషన్ నిబంధన మేరకు ప్రత్యేక వసతులు కల్పిస్తున్నామని వివరించారు. కూలర్లు, షామియానా, త్రాగునీరు మెడికల్ టీమ్ ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఓటర్లు ఇబ్బందులు పడకుండా ప్రత్యేక క్యూ లైన్ సదుపాయం కల్పిస్తున్నామని చెప్పారు. శనివారం సాయంత్రం 6 గం.ల నుంచి ప్రచారం, సభలు, సమావేశాలు నిషేధమని స్పష్టం చేశారు. లౌడ్ స్పీకర్‌లు కూడా నిషేధం అని అన్నారు. ఐదుగురికి మించకుండా ఇంటింటికి ప్రచారం చేసుకునే వెసులుబాటు ఉందని తెలిపారు. మద్యం షాపులు మూసివేయాలని, ఎవరైనా ఓటర్లను ప్రలోభపెట్టేందుకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన ఫొటో గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు) లేదా ఎన్నికల కమిషన్ గుర్తించిన ఓటర్లు 12 రకాల ధృవీకరణ పత్రాలతో ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఉందని తెలిపారు. పారదర్శకంగా నిస్పక్షపాతంగా ఎన్నికలను నిర్వహిస్తామని, దీనికి ప్రజలంతా సహకరించాలని కోరారు.13వ తేదీన ఉదయం 7 గం.ల నుండి సాయంత్రం 6 గం.ల వరకు ఓటుహక్కును వినియోగించుకునే అవకాశం ఉందని తెలిపారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. జిల్లాలోని మూడు నియోజకవర్గాల పరిధిలో క్రిటికల్, ఓటర్ టర్న్ ఔట్ బట్టి పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ చేస్తున్నట్లు తెలిపారు. పార్లమెంట్ పరిధిలో పోలింగ్ సిబ్బందికి ఇప్పటికే ఎన్నికల విధుల నిర్వహణపై శిక్షణ ఇచ్చామని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి ఐదు మోడల్ పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. అన్ని పోలింగ్ స్టేషన్‌లో సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. పార్లమెంట్ పరిధిలో 25 శాతం రిజర్వుతో బ్యాలెట్ యూనిట్స్,కంట్రోల్ యూనిట్స్, 40 శాతం రిజర్వుతో వివి ప్యాట్స్ ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. మొత్తానికి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పకడ్బంది చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

**ప్రింట్ మీడియాలో పోలింగ్ రోజు, ముందు రోజు ప్రచురించే ప్రకటనలకు ఎంసిఎంసి అనుమతి తప్పనిసరి...**


ఎగ్జిట్ పోల్ నిర్వహణ, ప్రచురణ నిషేధం,అభ్యర్థులు పోలింగ్ రోజున, పోలింగ్ ముందు రోజున ప్రింట్ మీడియాలో ప్రచురించే రాజకీయ ప్రకటనలకు మీడియా సర్టిఫికేషన్ కమిటి (ఎంసిఎంసి) అనుమతి తీసుకోవాలని తెలిపారు. ఎగ్జిట్ పోల్స్ నిర్వహణ ప్రచురణ నిషేధం అని పేర్కొన్నారు.


**పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశాం : ఎస్పీ హర్షవర్ధన్**

పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండి పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని ఎస్పీ హర్షవర్ధన్ పేర్కొన్నారు. పోలీస్ శాఖ తరపున చేపట్టిన ఏర్పాట్లపై వివరాలు వెల్లడించారు. ఎన్నికల బందోబస్తుకు 58 క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లొకేషన్లకు కేంద్ర పౌర మిలటరీ సిబ్బందిని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఆయా రూట్లలో పోలింగ్ కేంద్రాలకు ఈవిఎంలను తరలించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. స్పెషల్ ఫోర్స్, స్ట్రైకింగ్ ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించామని చెప్పారు. ఆదివారం నుంచి సోమవారం రాత్రి ఈవిఎంలు స్ట్రాంగ్ రూమ్‌లకు చేరే వరకు పోలీస్ శాఖ తరపున పకడ్బందీ చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రత్యేక దృష్టి సారించామని స్పష్టం చేశారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు తమ శాఖ తరపున అప్రమత్తంగా ఉంటామని, ఎక్కడ ఏ ఫిర్యాదు వచ్చిన వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలింగ్ పూర్తయిన తర్వాత ఈవిఎంలను భద్రత మధ్య స్ట్రాంగ్ రూములకు తరలిస్తామని చెప్పారు. ఈ విలేఖరుల సమావేశంలో సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పి. శ్రీనివాస్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ ఇస్రా తదితరులు పాల్గొన్నారు.

## 13న జరిగే ఎన్నికల రోజు పోలీస్ అధికారులు, సిబ్బంది బాధ్యతగా పని చేయాలి

**ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలి : జిల్లా ఎస్పీ రితిరాజ్**





సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ రితిరాజ్, పాల్గొన్న పోలీస్ సిబ్బంది

**ఇటిక్యాల,మే 11 ప్రభాతవార్త :** 13వ తేదీ సోమవారం జరగబోయే ఎన్నికలలో సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వహించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చేసుకోవాలని పోలింగ్ కేంద్రాల వద్ద ఏ సమస్య తలెత్తిన పోలీస్ ఉన్నతాధికారులకు తెలపాలని జిల్లా ఎస్పీ రితిరాజ్ పోలీస్ అధికారులను సిబ్బందిని ఆదేశించారు. శనివారం మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలోని పదవ బెటాలియన్‌లో ఎన్నికల రోజు పోలీస్ సిబ్బంది పాటించాల్సిన జాగ్రత్తలపై శిక్షణ కానిస్టేబుల్ అభ్యర్థులకు జిల్లా ఎస్పీ రితిరాజ్ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 13వ తేదీ నాడు జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో పోలింగ్ కేంద్రాల వద్ద విధులు కేటాయించిన శిక్షణ పోలీస్ కానిస్టేబుళ్లు అప్రమత్తంగా ఉంటూ బాధ్యతతో విధులు నిర్వహించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తగా ఉండాలని జిల్లా ఎస్పీ రితిరాజ్ శిక్షణ కానిస్టేబుల్స్‌కు సూచించారు. ఎర్రవల్లిలోని పదవ బెటాలియన్‌లో శిక్షణ పొందుతున్న ట్రైనీ పోలీస్ కానిస్టేబుల్స్‌కు 13వ తేదీన జరగబోయే ఎన్నికల సందర్భంగా విధులలో ఉన్నచోట ఎన్నికల నియమావళిని పాటించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శనివారం జిల్లా ఎస్పీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లతో మర్యాదగా ప్రవర్తించాలని, ప్రతి ఒక్కరిని క్యూ పద్ధతిలో పోలింగ్ కేంద్రంలోకి ఒక్కొక్కరిని మాత్రమే అనుమతించాలని సూచించారు. పోలింగ్ బూత్‌లోకి బూత్ ఎన్నికల అధికారి పిలిస్తే మాత్రమే వెళ్లాలి లేదంటే వెళ్లకూడదు అని, ప్రిసైడింగ్ ఆఫీసర్ సలహాల మేరకు నడుచుకోవాలి, క్యూ ఏర్పాట్లు సరిగ్గా నిర్వహించాలని, ఓటర్లను గుంపులుగా రావటానికి అనుమతి ఇవ్వకూడదని అన్నారు. సాయంత్రం 6 గం.ల తరువాత ఎవ్వరిని లోపలికి పంపకూడదని, ఒకవేళ అప్పటికే ఓటర్లు క్యూ లైన్‌లో ఉంటే పోలింగ్ అధికారి వారికి స్లిప్స్ అందించడం జరుగుతుంది. వారిని మాత్రమే అనుమతించాలని సూచించారు. డ్యూటీ స్థలాన్ని అత్యవసరమైన పరిస్థితుల్లో తప్ప వదిలి వెళ్లకూడదు. పోలింగ్ బూత్‌లోకి మంట కలిగించు వస్తువులను అనుమతించరాదని సూచించారు. ఎవరికైనా పోలింగ్ కేంద్రం వద్ద శాంతి భద్రతలకు సంబంధించిన సమస్య ఉందని భావిస్తే వెంటనే రూట్ మొబైల్ ఇంఛార్జి అధికారికి సమాచారం అందించాలని వారు వెంటనే అక్కడకు చేరుకుని సమస్యను పరిష్కరించడం జరుగుతుందని ఇంక అవసరం అనుకుంటే లోకల్ ఎస్సైకి సమాచారం ఇవ్వాలని అన్నారు. ఏదైనా పెద్ద సమస్య తలెత్తితే ఎస్సైలు, నోడల్ పోలీస్‌అధికారుల దృష్టికి తీసుకెళ్లిపరిష్కరించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో పదవ బెటాలియన్ కమాండెంట్ సాంబయ్య, సాయుధ దళ డీఎస్పీ నరెందర్‌రావు, అలంపూర్ సిఐ రవిబాబు, ఆర్‌ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది, శిక్షణ సిబ్బంది పాల్గొన్నారు.

## కలవరపెడుతున్న క్రాస్ ఓటింగ్

- బీజేపీకి కలిసి వచ్చే అవకాశం
- జనాల్లోకి మోడీ మానియా..హిందుత్వం
- ఫలితాలపై ప్రభావం చూపనుందా..?

**మహబూబ్‌నగర్ బ్యూరో,మే 11 ప్రభాతవార్త :** పార్లమెంట్ ఎన్నికలకు ఇంకా ఒక్క రోజే మిగిలింది. ఇప్పటికే ప్రచారం పర్వం ముగియగా అభ్యర్థులు అతర్మథనంలో పడ్డారు. ప్రచారంలో దూసుకుపోయినా క్రాస్ ఓటింగ్ ప్రభావం ఉంటుందని భావిస్తున్నారు. అయితే క్రాస్ ఓటింగ్ వల్ల బీజేపీకే పెద్ద ఎత్తున లాభం చేకూరనున్నట్లు తెలుస్తున్నది. కేంద్రంలో మళ్లీ మోడీ సర్కార్ రావాలని జనాల్లోకి వెళ్లినట్లు తెలుస్తున్నది. మోడీ మానియా ప్రభావం ఉమ్మడి పాలమూరులోని రెండు పార్లమెంట్ స్థానాల్లో ఉండనున్నది. అయితే గత అసెంబ్లీ కంటే ఓటింగ్ శాతం పెరగడం ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చు. ఇదే తరహాలో పార్లమెంట్ ఎన్నికల్లోనూ ఓటింగ్ శాతం పెరగనున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే క్రాస్ ఓటింగ్ ప్రభావం కూడా ఉండే అవకశాలు కనిపిస్తున్నాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు కొందరు బీజేపీ ఓటు వేసే అవకాశాలు ఉన్నట్లు సొంత పార్టీల్లోనే గుసగుసలు వినిపించడం గమనార్హం. 370 ఆర్టికల్ రద్దు, అయోధ్యలో రామాలయం హిందువులు మనోభావాలకు దగ్గరగా ఉండడం పార్టీకి కలిసివస్తున్నట్లు తెలుస్తున్నది. ట్రిపుల్ తలాక్ బిల్లు కూడా జనాల్లో ప్రభావం చూపనున్నట్లు సర్వేల ద్వారా తెలుస్తున్నది. ఇవే అంశాలు ఫలితాలపై ప్రభావం చూపనున్నట్లు తెలుస్తున్నది.

## ఓట్ల లెక్కింపులో ఆటంకాలు రానీయొద్దు

**సాధారణ పరిశీలకులు షెవాంగ్ గ్యాచో భూటియా, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రవినాయక్**





తనిఖీ చేస్తున్న సాధారణ పరిశీలకుడు, జిల్లా రిటర్నింగ్ అధికారి

**మహబూబ్‌నగర్,మే 11 ప్రభాతవార్త :** పాలమూరు యూనివర్సిటీలో ఏర్పాటు చేస్తున్న లోక్‌సభ సాధారణ ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌ల ఏర్పాటు పనులను ఎన్నికల సాధారణ పరిశీలకులు షెవాంగ్ గ్యాచో భూటియా, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జి. రవినాయక్‌లతో కలిసి శనివారం పరిశీలించారు. మహబూబ్‌నగర్ లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల లెక్కింపు కేంద్రాన్ని స్ట్రాంగ్ రూంల ఏర్పాట్లు యూనివర్సిటీ భవనాలలో జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఎన్నికల లెక్కింపు కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. కౌంటింగ్ కోసం ఏర్పాటు చేసే గదులను పరిశీలించి, పార్కింగ్ సదుపాయాలతో పాటు, భద్రతాపరమైన అంశాలను పరిశీలిస్తూ, పలు సూచనలు చేశారు. లెక్కింపు టేబుళ్ల కూర్పు,అధికారులు, అభ్యర్థులు, ఏజెంట్ల ప్రవేశం,ఇవిఎంల కదలికలపై సూచనలు ఇచ్చారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియకుఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అన్నారు. సిసి కెమెరాలు, లైటింగ్, బారికేడ్లు, పార్కింగ్, మీడియా సెంటర్ అన్ని వసతులు కల్పించాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుకు చేపట్టిన చర్యలు పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్‌లలో ఈవిఎంల భద్రతకు ర్యాక్‌లను పరిశీలించి, ఆయా సెగ్మెంట్ల ఇవిఎంలు పట్టేంత సంఖ్యలో ఏర్పాటు చేయాలన్నారు. జనరేటర్ సదుపాయం ఉండాలని,అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని అన్నారు. లెక్కింపు ప్రక్రియ,భద్రతా చర్యల గురించి సూచనలు చేశారు. ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారి పరిశీలకులకు వివరించారు.

## కాషాయ తోరణాల తొలగింపుపై రాస్తారోకో

**అధికారుల హామీతో విరమించిన ఆందోళన**



ఆందోళన చేస్తున్న హిందూ సంఘాల నేతలు

**చిన్నచింతకుంట,మే 11 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో శనివారం సాయంత్రం కాషాయ తోరణాలు తొలగించడంపై హిందూ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ బస్టాండ్ కూడలిలో బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు కురువ రమేష్ మాటాడుతూ హిందూ మనోభావాలకు ప్రతీకగా ఉండే కాషాయ తోరణాలను తొలగించడం హిందూ మనోభావాలను దెబ్బతీయడమేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కాషాయ తోరణాలు ఏ పార్టీకి చిహ్నం కాదని హిందూ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిబింబంగా ఉండే కాషాయ తోరణాలను ఎన్నికల నిబంధనల పేరిట అధికారులు తొలగించడం దారుణమన్నారు. తొలగించిన చోటే కాషాయ తోరణాలు మరల కట్టే వరకు ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. ఆందోళన వద్దకు ఏఎస్సై వెంకటస్వామి చేరుకుని నచ్చజెప్పే ప్రయత్నం చేసినా హిందూ సంఘాల నేతలు ఆందోళన కొనసాగించారు. పై అధికారులకు తెలిపి తొలగించిన చోట కాషాయ తోరణాలను కట్టేందుకు ప్రయత్తిస్తామని ఎఎస్సై తెలిపారు. దీంతో ఆందోళన విరమించారు. ఆదివారం ఉదయం వరకు కాషాయ తోరణాలు కట్టని పక్షంలో మండల కేంద్ర బంద్ చేపడతామని హిందూ సంఘాల నేతలు తెలిపారు.

## పరమ శివునికి ప్రత్యేక పూజలు

**బిజినేపల్లి,మే11 ప్రభాతవార్త:** నంది వడ్డెమాన్ గ్రామంలో శనివారం శనిత్రయోదశి సందర్భంగా శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి ప్రత్యే కంగా తిల అభిషేకాలు పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డా. గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి ఆధ్వర్యంలో శనేశ్వర స్వామికి, పరమ శివునికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తుల జన్మరిత్యా, గోచార రిత్యా అర్ధాష్టమ శని, అష్టమశని, ఏలినాటి శనిగ్రహదోషాలు తొలగుటకు, శనిగ్రహ శాంతి కొరకుశనేశ్వర స్వామిని నువ్వులనూనె, జల్లెడుపూలు, జమ్మిఆకులతో, బ్రహ్మ సూత్రం గల పరమ శివునికి భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు ప్రత్యే కంగా నిర్వహించడం విశేషపుణ్యం ఫలితం అన్నారు. గణపతి, నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఉమ్మడి జిల్లా వివిధ ప్రాంతాల నుంచి వచ్చినభక్తులు తెల్లవారుజాము నుండి స్వామివారికి ప్రత్యేకంగా అభిషే కాలు,అష్టోత్తర,అర్చనలు పూజలు చేశారు. పరమశివుని అభిషేక రుద్రాభిషేక అర్చన పూజలలో భక్తులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గోపాలరావు, గ్రామ ఆలయ కమిటి సభ్యులు, వీరశేఖర్, ప్రభాకర్, పుల్లయ్య,ఆలయ అర్చకులు గవ్వమఠం శాంతికుమార్, ఉమామ హేశ్వర్, మల్లికార్జున్, జయంత్,సాయి,భక్తులు,మహిళలుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు

## 144 సెక్షన్ అమలు

**ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలి : జిల్లా ఎస్పి రక్షిత కే మూర్తి**

**వనపర్తి ప్రతినిధి మే 11 ప్రభాతవార్త:** పార్లమెంటు ఎన్నికల సందర్భంగా జిల్లా ఎస్పి రక్షిత కే మూర్తి మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల సందర్భంగా జిల్లాలో శాంతిభద్రతలకు సంబంధించి ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా శని వారం సాయంత్రం 6 గంటల నుండి ఈనెల 14వ తేదీన సాయంత్రం 6 గంటల వరకు జిల్లాలో 144 సిఆర్‌పిసి సెక్షన్ అమలులో ఉంటుంది కావు న జిల్లాలో ఎవరు కూడా నలుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుంపు లు గుంపులుగా తిరగవద్దు, జిల్లాలో బహిరంగ సభలు, ర్యాలీలు నిషేధం ఉంటుందని పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ రోజున ఎవ్వరు కూడా పోలింగ్ కేంద్రాల చుట్టూ గుమికూడి ఉండవద్దు పోలింగ్ స్టేషన్ దగ్గరలో ఉన్న 100 మీటర్స్ లైన్స్ దాటి ఎవ్వరు లోపలికి రావద్దు కావున జిల్లాలో ప్రజలు ఇట్టి విషయంపైన దృష్టి సారించి పోలీస్ అధికారులకు సిబ్బంది సహకరించాలని, ఎవరైనా ఈ నియమ నిబంధనలను పాటించ కుండా ఇబ్బందులకు గురిచేస్తే వారిపైన,అలాగే నియోజకవర్గం కానీ ప్రజలు కానీ మొదలైన వారు ఉండకూడదని అలా ఉన్నవారిపై కఠనమైన చర్యలు తీసుకోవడం జరుగుతందని తెలిపారు. ఎవరైనా ఎన్నికల సమయంలో ఓటర్ల ను ప్రలోబాలకు గురిచేస్తు న్నారని సమాచారం తెలిస్తే వెంటనే సీవిజిల్ ఆప్‌లో కానీ,డయల్ 100కి కానీ దగ్గరలోని పోలీస్ స్టేషన్ వారికి కానీ సమాచారం ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు.

## దుర్గమ్మను దర్శించుకున్న జిల్లా మేనేజర్ హరికృష్ణ



వనదుర్గమ్మను దర్శించుకుంటున్న పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ హరిఖృష్ణ

**పాపన్నపేట, మే 11, ప్రభాతవార్త:**
ఏడుపాయల వనదుర్గా భవాని మాతను పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ హరిఖృష్ణ శనివారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న హరికృష్ణను ఆలయ సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకగా ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా హరికృష్ణ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందించి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో కొత్తపల్లి సొసైటీ చైర్మన్ రమేష్ గుప్తా, ఆలయ ధర్మకర్త రఘువీర్ నాగభూషణం, రైసు మిల్లరు అశోక్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## రెమ్యునరేషన్ అందరికి ఒకేలా ఇవ్వాలి

**-ఆర్‌డిఓకు టిఎస్ యుటిఎఫ్ బాధ్యుల వినతి**



ఆర్‌డిఓకు వినతి పత్రం అందచేస్తున్న టిఎస్ యుటిఎఫ్ ప్రతినిధులు

**నారాయణఖేడ్ టౌన్, మే 11, ప్రభాతవార్త:**
పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బందికి రాష్ట్ర వ్యాప్తంగా అందరికి ఒకే విధంగా రెమ్యూనిరేషన్‌ను అందించాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కె అశోక్, రాష్ట్ర కమిటి సభ్యులు కావీనాథ్ జాదవ్‌లు అన్నారు. శనివారం ఆర్‌డిఓకు ఈ మేరకు వినతి పత్రం అందించిన సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలు పూర్తయిన తర్వాత ఎన్నికల సిబ్బంది వారి వారి స్వస్థలాలకు చేరుటకు బస్సు సౌకర్యా ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బి ఏసప్ప, నారాయణఖేడ్ మండల అధ్యక్షులుకె హరిసింగ్, మండల కార్యదర్శి మూడ గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

**-ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి**

**పెద్దశంకరంపేట, మే11 ప్రభాతవార్త:**
అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టరన సంజీవరెడ్డి అన్నారు. శనివారం పట్టణానికి చెందిన పలువురు మైనారిటీ నాయకులు, ఎస్‌వైసీ ఫౌండేషన్ అధ్యక్షులు ఎండీ, సాబెర్‌హుస్సేన్ కాంగ్రెస్ నాయకులు ఆర్ఎన్. సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ షెట్కార్‌ల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మధు, సీనియర్ నాయకులు సురేందర్‌రెడ్డి, విగ్రం శ్రీనివాస్‌గౌడ్, ఆర్ఎన్. సంతోష్, నారాగౌడ్, సత్యనారాయణ, గంగారెడ్డి, వేణుగోపాల్‌గౌడ్, విటల్‌రెడ్డి, భానుగౌడ్‌తో పాటు పార్టీలో చేరిన వారిలో అహ్మద్ హుస్సేన్, జియా, షాకీర్, నిస్సార్, కజీమ్ తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

**-కండువాలు కప్పిన ఎమ్మెల్యే మాణిక్‌రావు**

**జహీరాబాద్, మే 11, ప్రభాతవార్త:** మండలంలోని కొత్తూర్(బి) గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్‌లో చేరారు. బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, బాలిరెడ్డి, అంజీగౌడ్, నర్సింహా, సంజీరెడ్డిలకు ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు బిఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ గుండప్ప, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు తట్టు నారాయణ, సొసైటీ చైర్మన్ మచెందర్, ప్రధాన కార్యదర్శి మోహన్‌రెడ్డి, నాయకులు రమేష్‌రెడ్డి, యూనిస్, ఎస్ బాబు, శ్రీకాంత్, అహ్మద్, తాజు, మాణిక్, యేసు, అరుణ్, అశోక్, రాజు, మల్లికార్జున్, మోహన్, కుమార్, శ్రీధర్, రవి, విక్రమ్, దశరథ్, ప్రశాంత్, నబి, సహబ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలి

**-మెదక్ జిల్లా యూత్ ఫెడరేషన్ అధ్యక్షుడు వెంకటేశం**




అవగాహన కల్పిస్తున్న మెదక్ జిల్లా యూత్ ఫెడరేషన్ అద్యక్షులు వెంకటేశం

**సంగారెడ్డి టౌన్, మే 11, ప్రభాతవార్త:**
ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు విధిగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని మెదక్ జిల్లా యూత్ ఫెడరేషన్ అధ్యక్షులు వెంకటేశం అన్నారు. శనివారం మెదక్ జిల్లా యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మెద్వాన్ స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో ఓటర్ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జి వెంకటేశం మాట్లాడుతూ తన ఒక్క ఓటుతో పోయేదేముందని నిర్లక్ష్యం వహించవద్దని, 1999లో ఒక ఓటుతో భారత ప్రభుత్వం అధికారం కోల్పోయిందని గుర్తు చేశారు. గతంలో ఒకటే ఓటు తేడాతో ఆంగ్లంపై గెలిచి హిందీ మన దేశ జాతీయ భాషగా గుర్తింపు పొందిందని పేర్కొన్నారు. మెద్వాన్ సంస్థ డైరెక్టర్ హెచ్ మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా ఓటేయాలని, తమ తమ పోలింగ్ బూత్‌లలో 100 శాతం ఓటింగ్ జరిగేలా ప్రతి ఒక్క ఓటరు తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మెద్వాన్ ఓ-ఆర్డినేటర్ మోజీబ్, మహిళలు పాల్గొన్నారు.

## స్వామి వారిని దర్శించుకున్న కేరళ ఐజిపి లక్ష్మణ్



స్వామి వారిని దర్శించుకొని వస్తున్న కేరళ ఐజీపీ

**కొమురవెల్లి, మే 11, ప్రభాతవార్త :**
మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామిని కేరళ ఐజీపీ జి.లక్ష్మణ్ శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అలయ అర్చకులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో అలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, అర్చకులు, ఎస్ఐ నాగరాజు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్దంగా పెద్దఎత్తున మద్యం తరలింపు

**-చోద్యం చూసిన ఎక్సైజ్ పోలీసులు...**
**-రామాయంపేటలో ఎన్నికల కోడ్ అపహాస్యం..?**

**రామాయంపేట, మే 11, ప్రభాతవార్త :**
ఈనెల 13వ తేదీ సోమవారం నాడు తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో మద్యం, డబ్బుల పంపిణీ యదేచ్ఛగా సాగుతుంది. ఓటర్లు ఆయా పార్టీల నాయకుల ప్రలోబా లకు గురికాకుండా ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేసినప్పటికీ, ఆయా పార్టీలు మాత్రం ఒక అడుగు ముందుకేసి ఓటర్లను తమ వైపుకు తిప్పు కోవడంలో సఫలీకృతులైనట్లు చెప్పవచ్చు. కాంగ్రెస్, బిజెపి, బీఆర్ఎస్ పార్టీల అభ్యర్థులు ప్రచార సమయంలో ఎన్నికల కోడ్‌ను ఎంత మా త్రం పట్టించుకున్న పాపాన పోలేదన్న విమర్శలు ఉన్నాయి... కార్నర్ మీటింగ్లో ట్రాఫిక్‌కు ఎంతో ఇబ్బంది కలిగిన వారు తమ ప్రచారం మాత్రం కొనసాగించుకున్నారు. ఈ విషయంలో ఎన్నికల సంఘం అధికారులు కూడా చూసి చూడనట్లుగా ఉండిపోయారు. మెదక్ పార్ల మెంట్ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా నీలం మధు, బీఆర్ఎస్ అభ్యర్థిగా వెంకట్రామిరెడ్డి, బిజెపి అభ్యర్థిగా రఘునందన్‌రావు పోటీలో ఉన్నారు. అయితే గత మూడు రోజుల నుంచి రామాయంపేట పట్టణం లో ఆయా పార్టీలు మద్యం, డబ్బుల పంపకాన్ని వేగవంతం చేశాయి. పట్టణంలో ఉన్న కుల సంఘాల పెద్దలను తమ వద్దకు పిలిపించుకొని వారిని తమ వైపు తిప్పుకోవడానికి శతవిధాలుగా ప్రయత్నాలు చేస్తు న్నారు. సోమవారం నాడు ఎన్నికలు జరుగుతుండడంతో శనివారం సాయంత్రం నుంచే వైన్స్ షాపులు, బార్లను మూసివేశారు. దీంతో ముందస్తుగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు, కార్యకర్తలు మ ద్యాన్ని నిలువ ఉంచుకున్నట్లు తెలుస్తుంది. స్థానికంగా ఉన్న అమృత బారు యాజమాన్యం నిబంధనలు పూర్తిగా తుంగలో తొక్కేసింది. శనివారం మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు ఈ బారులో నుండి అక్రమంగా మద్యం కాటన్‌లు పెద్ద మొత్తంలో బయటకు వెళుతూనే ఉన్నాయి. అయితే మద్యపాన ప్రియులు బారులో కూర్చొని తాగడానికి అనుమతి ఉంది, ఎట్టి పరిస్థితుల్లోనూ బారులో నుంచి మద్యాన్ని బయటకు అమ్మకూడదన్న నిబంధనలు స్పష్టంగా ఉన్నప్పటికీ, ఈ బారు యాజమాన్యం ఆ నిబంధనలను తుంగలో తొక్కి, రోజంతా య దేచ్ఛగా వైన్స్ మాదిరిగా అమ్మకాలు సాగించింది. కాటన్‌ల కొద్ది కాటన్‌ల మద్యం బాటిల్‌లు బారులో నుంచి బయటకు అమ్ముతున్నారని సమాచారం రావడంతో విలేకరులు అక్కడికి వెళ్లి చూడగా వాస్తవాలు బయటపడ్డాయి. ఇంతకుముందు కూడా ఇదే అమృత బారులో యాజ మాన్యం మందు బాబులకు గడువు ముగిసిన బీరులను సప్లై చేసి అడ్డంగా దొరికిపోయింది. నిబంధనలకు విరుద్దంగా బారు పని చేస్తున్న ఎక్సైజ్ పోలీసులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.




రామాయంపేటలో ఉన్న అమృత బార్

### మద్యాన్ని బారులో నుంచి బయటకు అమ్మకూడదు

**-ఎక్సైజ్ సీఐ రాణి వివరణ...**

రామాయంపేట పట్టణంలో ఉన్న అమృత బార్ యాజమాన్యం నిబం ధనలు తుంగలో తొక్కి మద్యం కాటన్‌లను బయట వ్యక్తులకు అమ్ము తున్న విషయంలో స్థానిక ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాణి వివరణ ఇచ్చారు. మద్య ప్రియులు బారులో కూర్చొని సేవించడానికి మాత్రం అనుమతి ఉందన్నారు. అంతే తప్ప బారు యాజమాన్యం బయటి వ్యక్తులకు మద్యాన్ని అమ్మకూడదని తెలిపారు. తాము (విలేకరులం) బారు వద్ద ఉన్నామని, బారులో నుంచి మందు కాటన్‌లు బయటికి వెళ్తున్నాయని, కానిస్టేబుల్‌ను పంపిస్తారా..? అని ప్రభాతవార్త విలేకరి ప్రశ్నించగా...మంచిదండి మంచిది నాకు పై ఆఫీసర్ నుంచి కాల్ వస్తుంది అని సీఐ రాణి ఫోన్ పెట్టేశారు.

# సిద్దిపేట మినీ స్టేడియంలో త్వరలోనే ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు నిర్వహిస్తాం

**-ఉచిత సమ్మర్ క్యాంపులను క్రికెట్ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలి**
**-హెచ్‌సీఏ అధ్యక్షుడు : జగన్ మోహన్**

**సిద్దిపేట రూరల్, మే 11, ప్రభాతవార్త:**
సిద్దిపేట జిల్లా కేంద్రంలోని మినీ క్రికెట్ స్టేడియంలో త్వరలోనే ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఏర్పాటు చేస్తామని హైదారాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్‌మోహన్ తెలిపారు. రాష్ట్రంలో 29 జిల్లా కేంద్రాల్లో హెచ్‌సీఏ అధ్వర్యంలో క్రీడాకారులకు ఏర్పాటు చేసిన ఉచిత సమ్మర్ క్రికెట్ క్యాంపును హెచ్‌సీఏ అధ్యక్ష, కార్యదర్శులు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు చొరవతో అద్భుతమైన క్రికెట్ మైదానం ఏర్పాటు చేసుకున్నామన్నారు. త్వరలోనే స్టేడియంలో ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఏర్పాటు చేస్తామన్నారు. సిద్దిపేటలోని సమ్మర్ క్యాంపులో 200 ఒది క్రీడాకారులు ట్రైనింగ్ తీసుకోవడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 3 వేల మంది క్రీడాకారులు ఉచిత క్రికెట్ క్యాంపులో ట్రైనింగ్ తీసుకుంటున్నారని తెలిపారు. ఉచిత శిక్షణ క్యాంపులో పాల్గొంటున్న వారికి హైదారాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్వర్యంలో విలువైన సర్టిఫికెట్ అందజేస్తామన్నారు. అలాగే హెచ్‌సీఏ వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేయిస్తామని వారు అడే ప్రతి మ్యాచ్ రికార్డు చేయడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా క్రీడాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. సిద్దిపేటలో మరిన్ని మ్యాచ్‌లు అడించడానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో హెచ్‌సీఏ ఉపాధ్యక్షులు దల్జిత్ సింగ్, కార్యదర్శి దేవరాజ్, మెదక్ జిల్లా కార్యదర్శి రాజేందర్, సిద్దిపేట కార్యదర్శి కలకుంట్ల మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.




క్రీడాకారులతో మాట్లాడుతున్న హెచ్‌సీఏ అధ్యక్షులు జగన్

# స్ట్రాంగ్ రూమ్ వద్ద కటుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలి



నర్సాపూర్‌లోని బివిఆర్ఐటి కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్ లను పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి. కలెక్టర్ రాహుల్‌రాజ్ తదితరులు

**-జిల్లా ఎన్నికల అధికారి , జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్**
**-స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి**

**నర్సాపూర్ మే, 11. ప్రభాతవార్త:**
స్ట్రాంగ్ రూమ్ వద్ద కటు దిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలనిజిల్లా ఎన్నికల అధికారి ,జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ పేర్కొన్నారు.సాదారణ ఎన్నికలు2024 ఎన్నికల నియమావళి అమలులో బాగంగా శనివారం నర్సాపూర్ సమీపంలోని బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లను ఆయన పరిశీలించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూస్ట్రాంగ్ రూమ్ వద్ద కటు దిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని సూచించారు.కట్టుదిట్టమైన ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా పటిష్ట పర్చాలని ఆయన అన్నారు. అంతేగాక కౌంటింగ్ రోజున ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని,కౌంటింగ్ సెంటర్‌లలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయన అధికారులకు సూచించారు.ఈకార్యక్రమంలోజిల్లా ఎన్నికల అధికారి ,కలెక్టర్ రాహుల్‌రాజ్ వెంట ఎన్నికల అధికారి ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి,తహాశీల్దార్ లు కమలాద్రి, శ్రీనివాస్ చారి,ఆంజనేయులు,ఎన్నికల సిబ్బంది తదితరులున్నారు.

# కూలే స్థితిలో ఉన్న కరెంటు స్తంభం

**-పట్టింపు లేని విద్యుత్ అధికారులు**
**-ఆందోళనలో వాహనాదారులు, రైతులు**

**కొమురవెల్లి, మే 11, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని ఐనాపూర్ ఎల్లమ్మ గుడి నుంచి తిమ్మారెడ్డిపల్లి వెళ్లే దారిలో మొదటి కెనాల్ కాలువ సమీపంలో సింగిల్ ఫేస్ కరెంటు లైన్ స్తంభం భూమి భాగాన విరిగిపోయి ఉన్న పట్టించుకునే నాథుడు లేడని గ్రామస్తులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. స్తంభానికి సపోర్టుగా ఉన్న వైర్ కూడా గత సంవత్సరం వడగళ్ల వానకు తెగిపోయి శిథిలావస్థకు చేరుకుందని తెలిపారు.దీనికి ఎదురుగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకర స్థితిలో ఉండడంతో వాహనదారులు, పరిసరా వ్యవసాయదారులు అందోళన వ్యక్తం చేస్తున్నారు. వైర్లకు సపోర్టుగా కట్టెలు కట్టిన నిలువ లేని స్థితిలో సింగిల్ ఫేస్ వైర్ కనబడుతుందని తెలిపారు. కొమురవెల్లి సబ్ స్టేషన్ ఏఈ, జూని యర్ లైన్‌మెన్, హెల్పర్లకు గత సంవత్సరం నుంచి మొరపెట్టుకుంటున్న పట్టిం చుకోవడం లేదని తెలిపారు. విరిగిన సపోర్టు వైర్ తెగిన స్తంభమును రీప్లేస్ చేసి కరెంటు వైర్‌ను గుంజి లైన్ వేయమంటే ఎవరు పట్టించుకోవడం లేదని తెలిపారు. ఏఈకి సమస్యను ఎన్ని సార్లు విన్నవించిన పెడచెవిన పెడుతున్నారని పేర్కొన్నారు. కరెంటు స్తంభం రోడ్డు వైపు వంగి రోడ్డుపై కూలేస్థితిలో ఉందన్నారు. ఇప్పటికైనా సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

# ఓటర్లూ ..పదండి ముందుకు..!

**హైదరాబాద్, మే 11,ప్రభాతవార్త:**
గ్రేటర్ హైదరాబాద్ కోటిమందికి పైగా నివసిస్తున్న మహానగరం, ప్రతిసారి ఎన్నికల్లో మాత్రం ఓటింగ్ శాతం చాలా తక్కువగా నమోదవుతుంది. ఏ ఎన్నికలైనా 50శాతానికి మించి దాటడం లేదు. ఓటర్లలో నిర్లిప్తతతో పోలింగ్ కేంద్రాలకు రావడం లేదని విమర్శలున్నాయి. చదవుకున్నవారు, ఐటీ ఉద్యోగులు, యువత నిరాశక్తత వదిలి ఉత్సాంగా ఓటు వేసేలా హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారులు ప్రత్యేక దృష్టిసారించారు. ఈసారి ఎలాగైనా భాగ్యనగరంలో భారీగా ఓటింగ్‌శాతం నమోదయ్యేలా ప్రణాళికలు రూపొందించారు. పోలింగ్ శాతం తగ్గేందుకు మూలకారణాలు వెతికి ..పోలింగ్ పెంచే చర్యలకు చేపట్టారు. మహానగరంలో అధికంగా విద్యావంతులు, ఉద్యోగులున్నా .పోలింగ్‌శాతం మాత్రం పడిపోతూ వస్తుంది. 2020 గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికల్లో 46శాతం, 2019 లోక్‌సభ ఎన్నికల్లో 45, 2018 అసెంబ్లీ పోరులో 50శాతం మాత్రమే పోలింగ్ నమోదైంది. అలాగే 2023 ఎన్నికల్లో 48 శాతం నమోదైంది. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో 70శాతం నుంచి 90శాతం వరకు నమోదవుతుంటే .హైదరాబాద్‌లో మాత్రం గణనీయంగా పతనమవుతూ వస్తుంది.

### బుల్లెట్‌కన్నా..శక్తివంతమైంది బ్యాలెట్

బుల్లెట్‌కన్నా..శక్తివంతమైంది బ్యాలెట్ అని అబ్రహం లింకన్ అన్నట్లు ప్రజాస్వామ్య పాలనకు శ్రీకారం చుట్టాల్సిన తరుణమిది. అతుకులు గతుకులతో ఉండే రహదారులతో చీచీ ఇవేం రహదారులు..పేరుకుపోయిన మురుగుతో కాల్వల కంపు...ముఖానికి పౌడరేసుకున్నట్లుగా అమ్మో ఇదేం దుమ్ము..పొగలు చిమ్మే కాలుష్యం..పైపెచ్చు భరించలేని రణగొణధ్వనులుతో పట్టణాల్లో సామాన్యుడు పడే కష్టాలు నిత్యక్రుత్యం. బతుకుల మారవా అభివృద్ధి చెందాల్సి పట్టణాలు పల్లెలను మరిపిస్తున్నామని నిష్టూరమాడటం ఇంకేనాళ్లు..? ఎన్నికల్లో ఓటుతో సుపరిపాలనకు బీజం వేయాల్సిన సమంలో దూరంగా ఉండటం..తదుపరి బాధపడటం భావ్యమా..?అందుకే మేల్కొనండి. ఓటుతో అభివృద్ధికి బాటు వేయండి...గత వైఫల్యాలకు చరమగీతం పాడి వందశాతం పోలింగ్‌కు నడుం బిగించండి.

### ఒక్కఓటే కదా అనుకుంటే పొరపాటే..

నా ఒక్కఓటే కదా..వేస్తే ఎంత వేయకుంటే ఎంత అనుకునేవారివల్లే ఇదంతా.. భవిష్యత్తును నిర్దేశించే ఓటునే అపహాస్యం చేస్తే తదుపరి నష్టమెవరికీ గ్రామీణ ప్రాంతాల్లో కిలోమీటర్ల కొద్దీ నడిచి ఓటేసే వారెందరో..కానీ మహానగరంలో సకల సౌకర్యాలు ఉన్నాయి. పోలింగ్ కేంద్రం తెలియకపోయినా గూగుల్‌లో వెతికిపట్టుకునే పరిజ్ఞానం ఉంది. అలాంటప్పుడు ఓటుకెందుకు దూరంగా ఉండాలి.గతంలో ఒక్కఓటుతో ఓడిన ప్రజాప్రతినిధులు ఎందరో ..కార్పొరేటర్ ఎన్నికల్లోనూ ఒక్కఓటు ఎంతోకీలక భూమిక పోషించింది.

### సెలవనుకుంటే ..ఆశలకు సెలవే

ఎన్నికలొచ్చాయంటే చాలు..సెలవంటూ ముందుస్తు ప్రణాళిక సిద్ధం చేసుకునే యువతరం ఉండటం దయనీయం. ఉద్యోగాలు,ఫీజులంటూ పోరాటం చేసే యువ విద్యార్థులుఎన్నికలప్పుడు కనుమరుగవడవం తగునా..?విద్యావ్యవస్థలో మార్పు రావాలంటే ఓటే కదా ఆయుధం. దాదాపు అన్ని పట్టణాల్లోనూ ఓటు వినియోగించుకుంటున్న యువత సగమే..మిగతా సగం టూర్లు ..విందులతో కాలక్షేపం చేస్తున్నారు. ఓటు హక్కులేని విద్యార్థులు తమకుటుంబీకులకు తెలిసిన వారిని ఓటుపైపు నడిపించాలి.

### "నాఓట్ "యాప్‌లో పూర్తి సమాచారం..

ఓటర్లకు మరింత దన్నుగా ఉండేందుకు వీలుగా ఎన్నికల కమీషన్ "నాఓటు" అనే యాప్ కొత్తగా అందుబాటులోకి తీసుకొచ్చింది. మొత్తం ఆరు రకాల ఐచ్చికాలతో రూపొందించింది. దీనితో పోలింగ్‌రోజున ఓటరు సులభంగాతన ఓటు హక్కుని వినియోగించుకోవచ్చు.ప్రత్యేకించి దివ్యాంగ ఓటర్లకు ఇదిఎంతో దోహదపడనుంది.పికప్ సర్వీస్ అనేఐచ్చికాన్ని ప్రత్యేకంగా దివ్యాంగ ఓటర్లకోసం అందుబాటులో ఉంచారు, తమ ఎపిక్ సంఖ్యను నమోదు చేస్తే వీరిని పోలింగ్ కేంద్రానికి తీసుకెళ్ళాలి అనే సందేశం స్థానిక బీఎల్వోకు వెళ్తుంది. అయితే చరవాణి నంబర్ ఓటర్ జాబితాతో అనుసంధానం చేయడం తప్పనిసరి. పోలింగ్ కేంద్రానికి చేరుకోవడం కోసం ఇందులో గూగుల్ మ్యాప్‌సాయాన్ని ఉంచారు. ఈఆప్షన్‌ను ఎంచుకొని తమ పోలింగ్ కేంద్రం నమోదుచేస్తే జీపీఎస్ సాయంతో నేరుగా కేంద్రానికి చేరుకోవచ్చు. సమీపంలోని పోలింగ్‌కేంద్రం,పోలీస్ స్టేషన్, బస్టాండ్ ఎక్కడుందో తెలుసుకునేందుకు వీలుగా ఈయాప్‌ను రూపొందించారు. దూర ప్రాంతాల నుండి వచ్చిఓటు వేసి తిరిగి తమస్థలాలకు వెళ్ళే వారికి ఇది ఎంతో దోహదపడుతుంది. యాప్‌డౌన్‌లోడ్ కోసం గూగుల్ స్టోర్‌లోకి వెళ్ళి నాఓటు అని టైప్‌చేస్తే సరిపోతుంది. ఎలాంటి రిజిస్ట్రేషన్ అవసరం లేకుండా ఈయాప్ ద్వారా సేవలు పొందవచ్చు.

## రోడ్డు ప్రమాదానికి గుర్తైన వ్యక్తి మృతి

**అక్కన్నపేట,మార్చి11,ప్రభాతవార్త**
అక్కన్నపేట మండలం వంకాయతండాకు చెందిన గుగులోతు రాజు'(41) అనేవ్యక్తి గత రెండు రోజుల క్రితం చాపతండా శివారులో ద్విచక్ర వాహణం అదుపుతప్పి తీవ్రగాయాలైన సంగతి తెలిసిందే.అయితే గాయాలైన రాజును చికిత్స నిమిత్తం వరంగల్‌లోని ఎమ్‌జిఎమ్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మధ్యాహ్నం మృతి చెందినట్లు మృతుని భార్య రజిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తాంద్ర వివేక్ ఒక ప్రకటనలో తెలిపారు.

## చిట్టీల డబ్బుతో ఉడాయించారు

**-ప్లాట్లు కొని, సినిమా తీశారు.**
**-చివరకి పోలీసులకు చిక్కారు**

**హైదరాబాద్, మే11, ప్రభాతవార్త:** చిట్టీల వ్యాపారం పేరుతో పలువురి నుంచి కోట్ల రూపాయలు దండుకున్న దంపతులు అరెస్టయ్యారు. సైదాబాద్ ఈఓడబల్యూ డీసీపీ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం, బాలానగర్ ప్రాంతంలో చింతల్‌కు చెందిన మేకల నాగమణి, నాగ మున్నయ్య దంపతులు 2006 నుంచీ స్థానికంగా చిట్టీల వ్యాపారం నిర్వహిస్తున్నారు. ఈ వ్యాపారంలో దంపతుల కుటుంబీకులు గురుస్వామీ, రంగ నాయకులను భాగస్వాములుగా చేసుకున్నారు. చింతల్‌లో ప్రాంతంలో ఉండే కె.భవానీతో పాటు మరో 35 మంది నాగమణి వద్ద చిట్టీలుగా రూ.1లక్ష నుంచి రూ.5లక్షల వరకూ కట్టారు. దాంతో పాటూ కాలనీ వాసుల వద్ద ఎక్కువ వడ్డీ ఇస్తామని నమ్మబలికి నాగమణి నాగమునయ్య దంపతులు భారీ డబ్బులు మరిన్ని దఫాలుగా తీసుకున్నారు. కాగా గత కొంతకాలంగా చిట్టీలలో డబ్బులు పెట్టిన వారికి నగదు ఇవ్వకుండా ఏదో ఒక సాకు చెబుతూ వస్తున్నారు. ఈ క్రమంలో చిట్టీ నిర్వహకులైన దంపతులు డబ్బు ఇవ్వకుండా ఉడాయించారు. దాంతో మోసపోయిన బాధితురాలు భవానీతో పాటూ మరికొంత మంది బాధితులు సైబరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో అఫెన్స్ వింగ్ పోలీసులు ఇద్దరు నిందితులనూ అరెస్ట్ చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా, చిట్టీల పేరుతో బాధితుల నుంచి రూ.4.15 కోట్లు దొంగిలించినట్లు తేలింది. ఆ డబ్బుతో నిందితులు జీడిమెట్ల ప్రాంతంలో ప్లాట్లు, ఇళ్ళు కొనుగోలు చేసి, 'మెకానిక్' పేరుతో ఒక సినిమా కూడా నిర్మించారని పోలీసులు తెలిపారు.

## మూగబోయిన మైకులు.. ఆగిన ప్రచార రథాలు..

**హైదరాబాద్, 11 ప్రభాతవార్త**
లోక్‌సభ ఎన్నికల ప్రచారం ముగిసింది. మైకులు మూగబోయాయి. ర్యాలీలు నిలిచిపోయాయి. రోడ్‌షోలు, కర్నార్ మీటింగ్‌లు, బహిరంగసభలు ముగిసిపోయాయి. మాటల తూటాలు ఆగిపోయాయి. ఎన్నికల ప్రచారంతో హోరెత్తిన నగరంలో నిశ్శబ్ధ వాతావరణం నెలకొంది.బస్తీలు, కాలనీల్లో విస్కృతంగా పర్యటించిన అభ్యర్థులు కాళ్లకు విశ్రాంతినిచ్చారు.శనివారం సాయంత్రం 5 గంటలకు నగరంలో ప్రచారం పరిసమాప్తమైంది. ఇక మిగిలింది ఒక్కరోజే. సైలెంట్ ప్రచారం, ఓటింగ్‌పై దృష్టి సాధించారు. గంపగుత్త ఓట్లు ఎలా పొందాలనే వ్యూహాలకు పదును పెడుతున్నారు.ఓట్లకు నోట్ల పంపిణీకి రహస్య మంతనాలు మొదలయ్యాయి. అవి గుంభనంగా ఎక్కడ జరగాలో అక్కడ గుట్టుగా జరుగుతున్నాయి. నగదు చేతులు మారుతోంది. కొన్ని చోట్ల పనుల హామీలు పొందినట్లు తెలుస్తోంది. ఈ ఎఇన్నకల్ని మూడు ప్రధాన పార్టీలు ప్రతిష్టాత్మకంగా, సవాల్‌గా తీసుకున్నాయి. గ్రేటర్ పరిధిలో సికింద్రాబాద్, హైదరాబాద్, మల్కాజ్‌గిరి, చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గాలతో పాటు విభిన్న జాతులు, సంస్కృతులు ప్రజలుండటంతో అన్ని పార్టీలూ రాజధాని నగరం పై ప్రత్యేక దృష్టసారించాయి. దీంతో అన్ని పార్టీల అగ్రనేతల్ని ప్రచారంలోకి దింపడంతో ఒక రకంగా నగరం ఉక్కిరిబిక్కిరయ్యింది. వీఐపీల పర్యటనలతో, ట్రాఫిక్ మళ్లింపులతో కొన్ని ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. కాంగ్రెస్ నుంచి రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి, బిఆర్ఎస్‌కు ప్రత్యేక జాతీయ నేతలు లేకపోవడంతో కెటిఆర్‌లు చక్కబెట్టారు.గ్రేటర్‌లో కెటిఆర్ అన్ని నియోజకవర్గాల్లో రోడ్‌షోలు నిర్వహించారు.

ప్రచారం చివరి రోజు మెజార్టీ అభ్యర్థులు బైకులు, వాహనాలతో లోక్‌సభ నియోజకవర్గంలోని ప్రధాన మార్గాల్లో ర్యాలీ నిర్వహించారు. వందలు, వేల సంఖ్యల్లో బైక్‌లతో బల ప్రదర్శన చేశారు. దీంతో పలు ప్రాంతాల్లో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. ఇంటింటి ప్రచారంతో పాటు అభ్యర్థులకు మద్దతుగా పార్టీల అగ్రనేతలూ రోడ్ షోలు, కార్నర్ మీటింగ్‌లు నిర్వహించారు. మెజార్టీ స్థానాల్లో మూడు ప్రధాన పార్టీల మధ్యే పోటీ ఉంది. విజయం లక్ష్యంగా అభ్యర్థులంతా విస్కృత ప్రచారం నిర్వహించారు. ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకుంటూనే, గెలిపిస్తే ఏం చేస్తామో వివరిస్తూ ఓటర్ల అదరణ చూరగొనే ప్రయత్నం చేశారు. ముందుగా బిజెపి అభ్యర్థులను ప్రకటించగా, ప్రచారానికి వారికి ఎక్కువ సమయం లభించింది. నామినేషన్ల దాఖలు ప్రక్రియ మొదలైన అనంతరం అధికార పార్టీ అభ్యర్థులు ప్రచారంలో జోరు పెంచారు. కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల అభ్యర్థుల ప్రకటనలో కొంత జాప్యం జరిగింది.

### పరిమిత సంఖ్యలో ఓట్ల కొనుగోలు..

అసెంబ్లీ,పార్లమెంట ఎన్నికలు విడివిడిగా రావడంతో ఎన్నికలపై సర్వత్రా ఆసక్తి ఎన్న గిల్లింది.ఎమ్మెల్యే ఎన్నికలు ముగియడంతో స్థానిక నేతల్లో ఆసక్తి తగ్గడం రికార్డు స్థాయిలో ఉష్ణాగ్రతలు నమోదు అవుతుండటంతో ఎన్నికలపై ఆసక్తి జాడ లేకుండా పోయింది. అభ్యర్థి ఆయా ప్రాంతాల్లో పర్యటించిన సందర్భాల్లో తప్ప పార్లమెంట్ నియోజవకవర్గ వ్యాప్తంగా ఏకకాలంలో ప్రచారం జరుగుతున్న సందర్భాలు లేవు. దీంతో ఓటింగ్‌కు కొద్ది గంటలే ఉండటంతో తెర వెనుక ఎత్తులకు నేతలు పదను పెట్టారు. ఒక్కో పార్లమెంట్ పరిధిలో 14లక్షలకు పైగా ఓటర్లు ఉండటంతో తమవి కావు అనుకున్న ఓట్ల టార్గెట్ చేసి కొనుగోలు చేసే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ప్రధానంగా గ్రేటర్‌లో మూడు పార్టీలు ఈతరహా కసరత్తు వైపు మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తుంది. ప్రధానంగా పేద,మధ్యతరగతి ప్రజల ఓట్లు లక్ష్యంగా చేసుకుని వారు నివాసముండే బస్తీలు, కాలనీల్లో పెద్దఎత్తున ప్రలోభాలకు సిద్దమౌవుతున్నారు.

### అభ్యర్థుల్లో టెన్షన్..టెన్షన్

రేపే పోలింగ్ జరగనుండటంతో ఆయా పార్టీల నుంచి ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థుల్లో టెన్షన్ మొదలైంది.కంటిమీద కునుకులేకుండా ఇప్పటి వరకు ప్రచారం కొనసాగించారు. పార్టీల పరంగా వారివారి మెనిపెస్టోతో హామీలు ఇచ్చినప్పటికీ స్థానికంగా అభ్యర్థులు సైతం తాము గెలిస్తే పాలక వర్గాలకు,పాలన వారికి పనులు చేసిపెడతామంటూ హామీలు ఇచ్చారు.ఎన్నికలంటే ముందు రోజు కీలకం కావడంతో ప్రత్యర్థులు ఎలాంటి వ్యూహాలు అమలు చేస్తున్నారనే దానిపై ఆరాతీస్తున్నారు. ప్రచారం ముగియడంతో అర్థరాత్రుల సమయంలో రహస్య మంతనాలు జరుపుతున్నారు. ముఖ్యంగా మహిళలు, యువకులను మచ్చిక చేసుకోవడంతో పాటు ఆయా కులసంఘాలు,ఉగ్యోగసంఘాలు, వివిధ బస్తీల నాయకులతో మంతనాలు జరుపుతున్నారు. తాము గెలిస్తే అన్నివిధాల సహకరిస్తామని తమకాలనీని అభివృద్ధి చేసేలా నిధులు కేటాయిస్తామని హామీలిస్తున్నారు.

## ప్రతి ఓటరు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

**-సమావేశంలో రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ శశాంక**
**-సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలు : డిసిపి శ్రీనివాస్**

**అత్తాపూర్ మే11,ప్రభాతవార్త :** పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఈనెల 13 జరుగనున్న పోలింగ్‌లో ప్రతి ఓటరు పాలుపంచుకుని స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి,కలెక్టర్ శశాంక తెలిపారు.పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశామని వెల్లడించారు.శనివారం రాజేందర్ నగర్‌లోకి రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో చేవెళ్ల డిసిపి శ్రీనివాస్‌తో కలిసి కలెక్టర్ శశాంక,పోలింగ్ కౌంటింగ్ కోసం చేపట్టిన ఏర్పాట్ల గురించి వివరాలను వెల్లడించారు.ప్రజలు ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు.ఓటరు కార్డు లేకపోయినా ,ఎన్నికల సంఘం నిర్దేశించిన ఇతర 13 రకాల గుర్తింపు కార్డులో ఏదైనా ఒకదానిని వెంట తెచ్చుకుని ఓటు వేయవచ్చని సూచించారు.ఈనెల 13వ తేదిన ఉదయం 7 గంటల నుండి సాయంత్ర 6 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందని ,వాస్తవానికి ప్రతిసారి సాయంత్రం 5 గంటల వరకే పోలింగ్ గడువు ముగిసేదని,ఈసారి దానిని మరో గంట పాటు పొడిగించడం జరిగిందన్నారు.ప్రతి ఓటరు తప్పనిసరిగా ఓటు వేయాలని,ప్రజాస్వామ్య ప్రాధాన్యతను చాటి చెప్పాలని సూచించారు.జిల్లాలో పోలింగ్ శాతం పెంపొందించేందుకు ఇప్పటికే అన్ని నియోజకవర్గాల పరిధిలో ప్రచార,అవగాహన కార్యక్రమాలు నిర్వహించమని కలెక్టర్ తెలిపారు.ఓటర్లకు 99.23 శాతం మేరకు ఓటు సమాచార స్లిప్‌లను బిఎల్ఓల నేతృత్వంలో సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ పంపిణీ చేశామని చెప్పారు.ప్రలోభాలకు అస్కారం లేకుండా పోలింగ్‌కు 72 గంటల ముందు నుండి నిఘాను ముమ్మరం చేయించామని నిఘా బృందాల సంఖ్యను రెట్టింపు చేసి విస్తృత తనిఖీలు కొనసాగిస్తున్నామని తెలిపారు.

### సంతోషకరమైన అనుభవాలను అందిస్తుంది

శామిర్‌పేట మే11,ప్రభాతవార్త : అతిపెద్ద అమ్యూజ్‌మెంట్ పార్క్‌చైర్ వండర్‌లా హాలిడేస్ లిమిటెడ్,తమ వండర్‌లా హైదరాబాద్ పార్క్‌లో సమ్మర్‌లా ఫియస్టా ని నిర్వహిస్తోంది.ఇది జూన్ 11వరకు కొనసాగనుంది.వండర్‌లా వద్ద అథిథులు వేసవి వినోదపు స్పూర్తిని నిర్వచించే హై థ్రిల్ రైడ్‌లు ,ఆహ్లాదకరమైన వాటర్ రైడ్‌ల యొక్క సంతోషకరమైన శ్రేణి అనుభవాలతో పాటు మరపురాని సాహసాన్ని అందిస్తుందని వెల్లడించింది.